నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం 25 జనవరి 2025 పేజీలు 8

## ఆడపిల్లలు లేని సమాజం చీకటితో సమానం

**మహిళా సాధికారతతోనే ఆరోగ్యకరమైన కుటుంబం**

**బాల కార్మికులు, బాల్య వివాహాల నియంత్రణ మనందరి బాధ్యత**

**'బంగారు బాల్యం' రూపకల్పనపై కలెక్టర్‌కు ప్రశంసలు**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ స్వామి**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సామాజిక రుగ్మతలను రూపుమాపి ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదిగి సమాజ ఆవిష్కరణకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ యంత్రాంగానికి ప్రతి ఒక్కరు మద్దత్తుగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. 'జాతీయ బాలిక దినోత్సవాన్ని' పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్సు హాలులో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముందుగా 'బాలికా స్వేచ్ఛ - బాల్య వివాహాల నివారణ' కోసం మద్దతుగా ఏర్పాటు చేసిన బ్యానర్‌పై సంతకాలు చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఆడపిల్లలు లేని సమాజం చీకటితో సమానమని వ్యాఖ్యానించారు. ఆడపిల్లలు పుట్టకూడదనుకోవడం, బాల్య వివాహాలు చేయడం వంటి రుగ్మతలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యత నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నివారించడం కోసం కలెక్టరు ప్రత్యేక చొరవ తీసుకుని 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని రూపొందించారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలపై సమాజంలో చర్చ ప్రారంభమైందని, దీనిని మరింత ముందుకు తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వీయ నిర్ణయ స్థాయికి మహిళలు ఎదగాలని

మిగతా 3లో




## నేరాల నియంత్రణకు సాంకేతికత

**మార్చి 31 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసి కెమెరాలు ఏర్పాటు**

**చీరాలలో కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభించిన డిజిపి ద్వారకా తిరుమలరావు**




చీరాల, మేజర్‌న్యూస్: టెక్నాలజీతో నేరాలను నియంత్రించే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు అన్నారు. చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంలను ఎమ్మెల్యే మాలకొండయ్యతో కలసి డీజిపి ప్రారంభించారు. చీరాల చేరుకున్న డిజిపి ముందుగా నేర నియంత్రణపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడారు. వేస్తున్నామని రాష్ట్రంలో పెరిగిపోతున్న నేరాలకు టెక్నాలజీని ఉపయోగించి కళ్లెం వేస్తామని చెప్పారు. మార్చి 31.2025 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత భద్రత కల్పిస్తామని డిజిపి స్పష్టం చేశారు. టెక్నాలజీతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుసరిస్తున్న విధానాలను స్ఫూర్తిగా తీసుకొని ఒక డిసబుల్ పోలీసింగ్ వ్యవస్థను నిర్మించేందుకు సిద్ధమయ్యామని చెప్పారు. ఈ డిసబుల్ పోలీసింగ్ విధానం ద్వారా సంఘటనా స్థలంలో పోలీస్ అనే వ్యక్తి లేకపోయినా సీసీ కెమెరాలను ఉపయోగించి టెక్నాలజీ ద్వారా పోలీసు పని తీరును ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఇక దాతలు కూడా సీసి కెమెరాలు అందజేసి నేరరహిత సమాజంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డిఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,

మిగతా 3లో

## బధిరుల ఆశ్రమ పాఠశాలకు మౌలిక వసతులు

**క్రీడా ప్రాంగణం ఏర్పాటుతో పాటు మగ్గం, కంప్యూటర్ శిక్షణ**

**భోజనశాలకు కుర్చీలు, టేబుళ్లు అందివ్వనున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ**

**ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీలో మంత్రి డాక్టర్ స్వామి వెల్లడి**





బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం బాపట్ల నియోజకవర్గం వెదుళ్లపల్లిలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని దివ్యాంగులకు 6 వేల పెన్షన్, పూర్తిగా మంచంలో ఉన్న వికలాంగులకు 15 వేలు పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగు లకు వసతి గృహాల్లో ఉన్న పిల్లలకు వారి ఖాతాలోనే పెన్షన్ వేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ముఖ్య మంత్రి ఆదేశాలను అన్ని వసతి గ్రహాల్లో విద్యార్థులకు పెన్షన్లు వారి ఖాతాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాపట్ల ప్రభుత్వ బధిరులు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు మగ్గం వర్క్, కంప్యూటర్, శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు స్కూలు పుస్తకాలు, దుస్తులన్నీ కూడా

మిగతా 3లో





ఒంగోలు నగరంలోని 33వ డివిజన్ శ్రీ సత్యసాయి దేవస్థానంలో శుక్రవారం ప్రకాశం జిల్లా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభోత్సవంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు.



## నిజాయితీకి మారుపేరు డిజిపి తిరుమలరావు

**పోలీస్ శాఖకు వన్నె తెచ్చిన డిజిపి: ఎమ్మెల్యే ఏలూరి**

కారంచేడు, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో నిబద్ధత కార్య దక్షత, నిజాయితీకి మారుపేరు డిజిపి ద్వారకా తిరుమలరావు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కారంచేడులో ద్వారకా తిరుమలరావు సన్మాన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తి తిరుమలరావు అని కొనియాడారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపేట వేస్తూ పనిచేశారని గుర్తు చేశారు. ప్రజా రక్షణ ధ్యేయంగా పోలీస్ శాఖను అనుక్షణం అప్రమత్తం చేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించాలని కొనియాడారు. ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజలకు

మిగతా 3లో



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



వేమూరు (భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకున్న ఇరువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు నిమిత్తం శుక్రవారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు.మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన దండే వెంకట్రామయ్య, వేమూరు గ్రామానికి చెందిన ఖై తేపల్లి అశోక్ కుమార్ లు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోగా వారి వైద్య ఖర్చు నిమిత్తం వెంకటరామయ్యకు రూ 46,800లు,అశోక్ కుమార్ కు రూ 38,500 ల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబుకు బాధి త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేసాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో లోని అద్దేపల్లి రామాలయం వద్ద శుక్రవారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.క్రాప ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డా నాగసుధ ఈ శిబిరంలో రోగులకు అవసరమైన మందులు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని,మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కంపౌండేర్ జితేంద్ర, పద్మశ్రీ,సిబ్బంది ప్రసాదరావు,శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపూడిలో ఉచిత పశు వైద్యశిబిరం



నగరం, మేజర్‌న్యూస్ : రైతులు పాడి పంటల అభివృద్ధికి సహకరించాలని, పాడి పశువుల్లో వచ్చే వ్యాధులను అరికట్టేందుకు వైద్యుల పర్యవేక్షణ సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రమణమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపూడిలో పశువర్ సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రమణమ్మ మాట్లాడుతూ రైతులు పశుగ్రాసాల సాగును ఉపయోగించుకోవాలన్నారు. సుమారు 100 పాడి గేదెలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు శ్రీహరి, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎస్ఎం రహంతుల్లా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 31న జాబ్‌మేళా

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజ కవర్గ ఎమ్మెల్యే, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండషన్ సౌజన్యంతో ఈ నెల 31వ తేదీ న బాపట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. 50కి పైగా కంపెనీలు, 1000కి పైగా ఉద్యోగ అవకాశాలు. అర్హత 10వ తరగతి నుండి పిజి వరకు, జాబ్ మేళా కు వచ్చేవారు ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ సైజు ఫోటో , విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకురావలెను. రిజిస్ట్రేషన్ ఉచితం, స్థలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎజి కాలేజీ ఎదురు, సూర్యలంక రోడ్డు, బాపట్ల, రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి : 8500015566, 8179192707.

# క్రీడలతో మంచి ఉద్యోగావకాశాలు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ (మెన్) పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలను కళాశాల అకడమిక్ డైరెక్టర్ వివి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మంచి ఉద్యోగావకాశాలుంటాయని, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడతాయన్నారు. గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి ఆరు కళాశాలలు పాల్గొనగా, మొదటి మ్యాచ్‌లో ఎంఎఎం ఫార్మసీ కళాశాలపై ఆర్‌విఆర్‌జెసీ ఇంజనీరింగ్ కళాశాల విజయం సాధించగా, లీగ్ మ్యాచ్‌లో నగరం ఎస్‌వి ఆర్ఎం కళాశాల రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి నట్లు చెప్పారు. తొలుత వారు క్రీడా పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి, అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, పి. వెంకట నారాయణ, ప్రసన్నబాబు, కోకిల, సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ఆయా కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ సమయంలో ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలని మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ అంకమ్మరావు అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అద్దంకి ఆర్టీసీ గ్యారేజి వద్ద 'చోదకుల దినోత్సవం' శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అసిస్టెంట్ డిపో మేనేజరు షేక్ మహబూబీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంకమ్మరావు మాట్లాడుతూ బస్సు చోదకులు ప్రమాదాల నివారణలో కీలక భూమిక పోషించాలన్నారు. కచ్చితంగా ఓర్పు, నేర్పు, సహనం అవసరమని, స్టేజి సమీపంలోకి రాగానే బస్సును పక్కకు తీసి నిలపాలని, ప్రయాణీకులకు దిగిన తరువాతనే తిరిగి ప్రారంభం కావాలనీ సూచించారు. ఎన్నో ప్రమాదాలు చిన్న చిన్న పొరపాట్ల కారణంగానే జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వాహనాలను అధిగమించే సమయంలోనూ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఐ ప్రసన్నకుమారి, ఎస్ఐ కే. రవితేజ, అద్దంకి అగ్నిమాపక అధికారి జీ వెంకట్రావు, డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు పాల్గొన్నారు.

## సంక్షోభంలో కొల్లూరు ఇటుక పరిశ్రమ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాణ్యమైన ఇటుకల తయారీకి కొల్లూరు ప్రసిద్ధి. అయితే ప్రస్తుతం కొల్లూరు ఇటుక పరిశ్రమ సంక్షోభం ఎదుర్కొంటుందని స్థానికులు చెబుతున్నారు. కృష్ణానదికి ఇటీవల వచ్చిన వరదల కారణంగా తయారీదారులు తీవ్రంగా నష్టపోయిన విషయం విదితమే. మిగిలిన ఇటుక కూడా అమ్ముడుపోక బట్టీల్లోనే ఉందన్నారు.

# పశువుల పట్ల రైతన్నలు శ్రద్ధ వహించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పాడి పరిశ్రమ రైతులకు భీమా వంటిదని,అటువంటి పశువుల ఆరోగ్యంపట్ల రైతన్నలు శ్రద్ధ వహించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు.శుక్రవారం వేమూరు మండలంలోని కుచ్చెళ్ళపాడు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని అనురాధ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పశువుల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రస్తుత పరిస్థితుల్లో పాడి పరిశ్రమకు ప్రాధాన్యత వున్నదన్నారు.వైద్య శిబిరంలో పశు వైద్యాధికారి డాక్టర్ బి యశ్వంత్ 32 పశువులకు సాధారణ పరీక్షలు,30 గర్భకోశ పరీక్షలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించారు. శిబిరానికి వచ్చిన పశువులకు,పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె అభిజిత్ జేవిఓ,కే సాయి,బిఎస్ఎ,పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యుక్తధార పోర్టల్ ద్వారా ఇటిసిలో సిబ్బందికి శిక్షణ




బాపట్ల, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జాతియ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ కమీషనర్ కార్యాలయము, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ కమీషనర్ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో భాగంగా పనుల గుర్తింపు యుక్తధార పోర్టల్ ద్వారా సిబ్బందికి శిక్షణ కార్యక్రమమును బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రం నందు సుమారు 756 మందికి నిర్వహించుటకు ఆదేశించారు. బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రం పన్సిపాల్ డి. వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంబోత్సవం చేశారు -ఈ శిక్ష కార్యక్రమమును ఆంధ్రప్రదేశ్ కమీషనర్ కార్యాలయ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఎస్ టి ఆర్ టి విభాగం సంభంధించిన జె బి. సునీల్ కుమార్ వారి యొక్క టీమ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించుట జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో ఉన్న 3 శిక్షణా కేంద్రములో కాళహస్తి, అనంతపురం, బాపట్ల లో ఒకే సారి ప్రారంభించుట జరిగింది. రాష్ట్ర స్థాయి సామర్థ్య పెంపుదల, శిక్షణా విభాగం (1& సి బి) పర్యవేక్షకులు కె.స్వరూప రాణి ఈ కార్యక్రమం ఫిబ్రవరి 12 వ తేదీ వరకు 1320 మంది మొత్తం 37 విభాగలలో శిక్షణా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

# పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి: డాక్టర్ జోత్స్న



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పశువులను పోషించే రైతులు వాటి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని పశువుల వైద్యులు బోలగాని జోత్స్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశు సమర్థత శాఖ సూచనలతో మండలంలోని ఆరుంబాక గ్రామపంచాయతీలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వివిధ వ్యాధులతో బాధపడుతున్న 125 పశువులను రైతులు వైద్యశాలకు తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించి సంబంధిత డాక్టర్ వద్ద నుండి పశువులకు మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరంభాకా గ్రామ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు గాదే సాంబశివరావు, యూనిట్ ఇంచార్జ్ ఈ ఊరి దుర్గాప్రసాద్, యేమినేని కోటయ్య స్వామి, యేమి నేని సుబ్రమణ్యం, దాసరి రమణ మాస్టర్, డాక్టర్లు వాసు, ఝాన్సీ, షరీఫ్, శ్రావణి, యామిని, హారిక పాల్గొన్నారు.

## రాజ్యాంగ అమృతోత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ 75 వసంతాల వేడుకలు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగే ఈ కార్యక్రమంలో అమృతోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుంది. కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రసూన రాణి అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారి సిహెచ్ విజయలక్ష్మి, మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పాల్గొంటారని తెలిపారు డాక్టర్ పిసి సాయిబాబు బాపట్ల ఫోరం కార్యదర్శి.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయు నిగా పని చేస్తున్న డొక్కు శేషగిరిరావు (55) శుక్రవారం తెల్లవారుజామున రేపల్లె తన స్వగృహంలో గుండెపోటుతో మరణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం మండలం పల్లపట్ల పట్టపవారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారని ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు వారు తెలిపారు. ఆయనకు భార్య కుమార్తె ఉన్నారు. శేషగిరిరావు గతంలో నిజాంపట్నం మండలంలోని కొమరవోలు, నిజాంపట్నం, తదితర ప్రాథమిక పాఠశాలల్లో సెకండ్ గ్రేడ్ టీచర్గా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతి చెందాడని సమాచారం రావడంతో మండల విద్యాశాఖ అధికారులు శోభా చంద్, శేషగోపాలం, మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధ్యాయుని మృతి పట్ల యుటిఎఫ్ మండల శాఖ నివాళులర్పించారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగు దేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరం శుక్రవారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో నిర్వహించారు. వైద్య శిబిరంలో పశువులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ పశువులకు వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రగొల్ల బాల, పశు వైద్యాధికారి శ్రీ సాయి, వెటర్నరీ అసిస్టెంట్లు విజయ్ దుర్గ, మనోహర్, రమణయ్య, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎస్టీని.. నన్నేం చేయలేరు!!

## ఉమామహేశ్వరపురం సచివాలయ మహిళా పోలీస్ వింత ధోరణి

## నిత్యం విధులకు డుమ్మా, ప్రశ్నించిన వారిపై మాటలతో దాడి

## ఎక్కువగా మాట్లాడితే అట్రాసిటీ కేసులు పెడతానంటూ బెదిరింపులు

## మహిళా కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేను ఎస్టీని, నన్నేం చేయలేరు, నా జోలికి వస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెడతా అంటూ ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం గ్రామ సచివాలయ మహిళా పోలీస్ వింతధోరణితో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విధులకు సమక్రంగా రాకపోవడంతో ప్రశ్నించిన గ్రామ పెద్దలు, గ్రామస్తులపై మాటలతో ఎదురు దాడికి దిగుతుంది. ఈ మహిళా పోలీస్ మాకొద్దు బాబోయ్ అంటూ గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేకపోయింది. జోక్యం చేసుకున్న మండల స్థాయి అధికారులకు కూడా ఆమె చుక్కలు చూపింది. దీంతో చేసేదేమి లేక గ్రామస్తులు శుక్రవారం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను కలిసి ఫిర్యాదు చేశారు. విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. అదేమని అడిగితే మీరెవరు నన్ను అడగటానికి అని గ్రామస్తులు, గ్రామ పెద్దలపై వాదనకు దిగుతుంది. నేను ఎస్టీ నన్నెవ్వరూ ఏమీ చేయలేరు.. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటుంది. సదరు విషయాన్ని పంచాయతీ సెక్రటరీ, ఎంపిడివోల దృష్టికి తీసుకెళ్లామని, సెక్రటరీ, ఎంపిడివోలు పిలిపించి అడుగగా వారిని కూడా ధిక్కరించి మీరు గట్టిగా మాట్లాడితే నేను మీ మీద కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదించింది. 2024 ఎన్నికల్లో గ్రామంలోని మహిళలు, నాయకులపై గొడవలు పెట్టుకొని 13 మందిపై పెట్టి కేసులు పెట్టినట్టు గ్రామస్తులు కలెక్టర్‌కు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు.

## 26న రైతుల ర్యాలీని జయప్రదం చేయండి: రైతుసంఘం



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ విదానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆద్వర్యంలో ఈనెల 26వతేది ఒంగోలులో తలపెట్టిన మోటార్ సైకిల్స్, ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అద్యక్షులు జె.జయంతి బాబు పేర్కొన్నారు శుక్రవారం నాగులుప్పలపాడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే అన్నదాతల పట్ల నిరంకుశంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. గత ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం పలితంగా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు క్షమాణ చెప్పి వ్యవసాయ వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను రద్దూ చేస్తూ వ్రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విపలమైంద న్నారు. తిరిగి ఆచట్టాలను అమలు చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ఈనేపద్యంలో కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ కంపెనీల పెత్తనం కిందకు తెచ్చేవిదంగా ఉన్నాయని ధ్వజ మెత్తారు రైతాంగం పండించిన పంటలకు స్వామినాదన్ కమీషన్ మేరకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని నూతనంగా తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కార్మికులు పోరాడి సాదించుకున్న చట్టాలను అమలు చేయాలని కోరుతూ ఆమరణ నిరహర దీక్ష చేస్తున్న రైతు నాయకులు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చీమకుట్టినట్లు లేదని ఎద్దేవా చేశారు. ఈ విధంగా రైతు కార్మిక విదానాలకు వ్యతిరేకం అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 26వ తేదిన తలపెట్టిన మోటార్ సైకిల్ ట్రాక్టర్ ర్యాలీలో మండలంలోని రైతులు తమ ట్రాక్టర్లతో అదేవిదంగా కార్మికులు తమ వాహనాలతో వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

## కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పరిటాల 20వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. ఎల్వీ ప్రసాద్ కంటివైద్యశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 80 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైదులు బాషా, నాగరాజు, గ్రామ తెలుగు యువత నాయకులు కోట రవి, కోట శ్రీనివాసరావు, అల్లంనేని సాయి, పమిడిమళ్ల వెంకటేశ్వర్లు, పిన్నింటి రఘు, కోట సుమంత్, పిన్నింటి బాలకృష్ణ, అల్లంనేని సుధీర్, బెల్లం సురేష్ కోట ఆంజనేయులు, కోట భార్గవ్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలు లేని సమాజం చీకటితో సమానం



**మొదటి పేజీ తరువాయి** అన్నారు. ప్రతి బాలిక కనీసం డిగ్రీ పూర్తి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలోని పరిణామాలను గమనిస్తూ సొంత భావాలు వ్యక్తపరిచేలా ఉండాలని, తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్‌డాక్యుమెంట్‌లో మానవ వనరుల అభివృద్ధి - వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తు చేశారు. డిఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి హేన సుజన్, సార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్‌లు మాట్లాడారు.

**శభాష్ వసంత ...**

ఈ బాల్య వివాహం చేసుకోకుండా ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న వసంత అనే విద్యార్థి ఈ సందర్భంగా చెప్పిన మాటలు ఇతర విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపాయి. తన సొంత ఊరు దర్శి సమీపంలోని ఒక గ్రామమని, తనకు తల్లిదండ్రులు లేరని, ఏడో తరగతి పూర్తి కాగానే బంధువులు పెళ్లి చేయాలని చూశారని, బాల్య వివాహం చేసుకోవడం ఇష్టం లేదని, ఈ విషయం పంచాయతీ సెక్రటరీకి తెలియజేస్తానని చెప్పినట్టు వివరించింది. ప్రస్తుతం బొమ్మరిల్లులో ఉంటూ బిఎస్సీ చదువుకుంటున్నానని చెప్పగా మంత్రి, కలెక్టరు, మేయర్, అధికారులు ప్రశంసించారు. బాల్య వివాహాల నిషేధం కోసం ప్రభుత్వం రుపొందించిన పోస్టర్లను ఆవిష్కరించి, బాల్య వివాహాలు చేసుకోబోమని, జరగనివ్వబోమని, భాద్యత గల పౌరులుగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిఈవో కిరణ్‌కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, కార్మిక శాఖ సహాయ కమిషనర్ అనిత, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిసిపివో దినేష్‌కుమార్, స్టెప్ సిఈవో శ్రీమన్నారాయణ, సిడిపివోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బధిరుల ఆశ్రమ పాఠశాలకు మౌలిక వసతులు



**మొదటి పేజీ తరువాయి** అందజేస్తామని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్లో విద్యార్థులు భోజనాలు చేయడానికి అవసరమైన టేబుల్లు, కుర్చీలను స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అందిస్తారని తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో మరుగు దొడ్లు, వంటశాల, డైనింగ్ హాలును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు వసతులపై పేపరుపై రాసి ఇచ్చిన పేపర్లను మంత్రి పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో వసతులపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్‌దిబోరా, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సాంకేతికత



**మొదటి పేజీ తరువాయి** ఎస్పీ తుషార్ డూడి, ఏఎస్పీ విఠలేశ్వర్, డీఎస్పీలు ఎండి మోయిన్, జగదీష్ నాయక్, సీఐలు శ్రీనివాసరావు, భూషణం, శేషగిరిరావు, ఎస్సైలు కమలాకర్ రాజ్యలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, నాయకులు పులి వెంకటేశ్వర్లు, జనసేన నాయకుడు గూడూరు శివరాం ప్రసాద్, చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి పోలుదాసు రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి మంచికంటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## హాస్టల్ అపరిశుభ్రతపై మంత్రి అసహనం

### చీరాల బాలికల వసతి గృహంలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని బాలికల వసతి గృహాన్ని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. వంటగది, తరగతి గదులు, తదితర పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంత హాస్టల్ వార్డెన్, సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినులతో మంత్రి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసు&ఎరి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా



సాంఘిక సంక్షేమ హాస్టల్ల ఆధునీకరణలకు 140 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ ఏడాది ఫీజు రీఎంబర్స్‌మెంట్‌కు 200 కోట్లు విడుదల చేశారని, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మహేంద్రనాథ్, సోషల్ వెల్ఫేర్ డిడి రాజిదగోర, చీరాల ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్వోలు గోపీకృష్ణ, ప్రభాకర్‌రావు, హాస్టల్ వార్డెన్ సుజాత, అధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీకి మారుపేరు డిజిపి తిరుమలరావు




**మొదటిపేజీ తరువాయి** విశేష సేవ అందించిన ద్వారకాతిరుమల రావు అత్యున్నత స్థానానికి ఎదిగారన్నారు. ద్వారకా తిరుమలరావు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ద్వారకాతిరుమలరావును గజమాలతో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, గుంటూరు రేంజ్ ఐజి శ్రేష్ట త్రిపాటి, బాపట్ల ఎస్పీ తుషార్ డూడి, సిఐలు రమణయ్య, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీహరి, పొదవీరయ్య, షేక్ శంషుద్దీన్, తాటి నాగేశ్వరరావు, రంగయ్య, నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరావు బాపట్ల జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు



పర్చూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన ఎమ్మెల్యే ఏలూరి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


## ADDANKI MUNICIPALITY

### E-Procurement Tender Notice

| S. No. | Tender Notice Nos | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1. | 40/NIT/2024-25 & 41/NIT/2024-25 | Extension of 200mm dia HDPE Pipe Line Under 15th FC Grant and Formation of Gravel Road Under General Funds | 43.00 |

Download Start Date & Time : 23/01/2025 7.00 PM
Download End Start Date & Time : 06/02/2025 7.00 PM
Receipts of Bids end Date & Time : 07/02/2025 4.00 PM
Price Bid Opening Date & Time : 07/02/2025 4.30 PM
For further details visit "www.eprocurement.gov.in"
Contact Phone No. : 7331143660

Commissioner,
Addanki Municipality

# టీడీపీతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పునర్ నిర్మాణం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చంద్రబాబు తోనే సాధ్యం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను దావోస్ సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకుచాటడం ద్వారా పర్యటన విజయవంతమైందన్నరు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హొటల్ లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సమావేశం, స్విస్ కంపెనీలు ఓర్లికాన్, స్విస్ మెన్, ఆంగ్స్ ఫిష్టర్, స్విస్ టెక్స్టైల్స్ సంస్థల సీఈఓలతో ఏపీలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. సీఐఐ నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో పాల్గొని గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ పై ఎంతో ఆసక్తిదాయకంగా ప్రసంగించి, స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌లోని 10 మార్గదర్శక సూత్రాల గురించి వివరించారు. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీ మార్స్క్ సంస్థ సీఈఓతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మార్స్క్ సీఈవో విన్సెంట్ క్లర్క్ ఆసక్తి చూపడంతో తిరుపతి లేదా విశాఖలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి, నెట్వర్క్ భాగాల తయారీకి సిస్కో సంస్థను ఆహ్వానించారు. విశాఖలో పెట్రో కెమికల్ రంగంలోని యూనిట్ల స్థాపనకు, తిరుపతి లో సెమీ కండక్టర్ యూనిట్ స్థాపనకు దక్షిణ కొరియా సంస్థ ఎల్జికెమ్ సంస్థను ఆహ్వానించారు, కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈఓ ను ఇంటిగ్రేటెడ్ బ్రూవరి, బాటిల్ యూనిట్‌ను ఏపీలో ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. దిగ్గజ స్టీల్ కంపెనీ ఆర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మి ఎన్.మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ తో సమావేశం అయ్యి వెల్స్ పన్ చైర్మన్ బికె గోయింకాతో ఏపీలో పెట్టుబడుల కోసం ఆహ్వానించారన్నారు. దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను సాధించాలని అహర్నిశలు కృషి చేశారు. తన పుట్టినరోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి మంచి ఫలితాలే లభిస్తున్నాయని, దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సీఈవో రవికుమార్‌తో మంత్రి లోకేష్ చేసిన చర్చలు ఫలించాయన్నారు. ఈ విధంగా దావోస్ లో మూడు రోజులపాటు చంద్రబాబు బృందం దిగ్గజ కంపెనీలతో వరుస సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి గల అనుకూలతను వారికి వివరించడం ద్వారా వారు ఏపీలో పెట్టుబడులకు పెట్టడానికి ముందుకు వచ్చే విధంగా ఒప్పించడం ద్వారా దావోస్ పర్యటన విజయవంతమైంది అన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుకండి: మంత్రి అనగాని





రేపల్లే, మేజర్‌న్యూస్: రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి టీడీపీ నాయకులు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా పరిటాల యవసేన దండమూడి ధరణి కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చెయ్యటం అభినందనీయం అని రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు.మాజీ మంత్రి పరిటాల రవి మరిణించి సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉన్నారని అనగాని అన్నారు. శుక్రవారం పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వర్ధంతి సం దర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు 778 మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం అనగాని సత్య ప్రసా ద్ మాట్లాడుతూ పరిటాల రవి సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించారని పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించాలన్న తపనతో జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారని అనగాని సత్య ప్రసాద్ కొనియాడారు. ఫ్యాక్షన్ నిర్మూలన కోసం రాజీ లేని పోరు సాగించి, ఆ ఆశయ సాధనలోనే బలైపోయిన నేత అని అన్నారు.పరిటాల రవి మరణించి ఏళ్లు గడుస్తున్నా అభిమానుల గుండెల్లో ఇప్పటికీ నిలిచే ఉన్నారన్నారు. ఆయన చూపిన బాటలోనే తామంతా నడుస్తున్నామన్నారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ ముందుకెళ్తామన్నారు. గత 19 సంవత్స రాలుగా పరిటాల యువసేన నాయకులు పలు సేవా కార్యక్ర మాలు చేస్తున్నారని తెలిపారు. రక్తదానం చెయ్యంటం.. ప్రాణ దానంతో సమానమని ప్రతి ఒక్కరు మెగా రక్త దాన శిబిరంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల యువసే న అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, గూడపాటి శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘం చైర్మన్ పంతాని మురళీధర్ రావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, అజయ్ పరిటాల యువసేన నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి స్వామికి వినతిపత్రం ఇచ్చిన గోగన ఆదిశేషు



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కి బాపట్ల జనసేన దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు బధిరుల పాఠశాలలో వినత పత్రం అందించారు. అర్జీ లో పొందుపరిచిన అంశాలు ఇలా ఉన్నాయి. మన ఎన్డీ.ఏ కూటమి ప్రభుత్వంలో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ త్వరలో ప్రకటించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో వ్యాపారం చేసుకుంటున్న దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల సబ్సిడీతో ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రతి జిల్లాలో 10 సెంట్లు స్థలంలో దివ్యాంగుల కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని,చదువుకొని ఖాళీగా ఉన్న దివ్యాంగులకు ప్రతి సంవత్సరం బ్యాక్లర్ పోస్టులు విడుదల చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, పఠాన్ జానీ భాష,మౌలాలి, వీరాజు, గంట నాగమల్లేశ్వరరావు, ముద్దా రవికిరణ్ పాల్గొన్నారు.

# ప్రణవ్‌ను అభినందించిన మంత్రి అనగాని




రేపల్లే, మేజర్‌న్యూస్: చిన్నపిల్లలకు చిన్న వయసు నుంచి దేశభక్తిపై మక్కువ నేర్పించాలని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రేపల్లె కు చెందిన కొత్తమాసు మోహన్ కళ్యాణ్, మధులత ల కుమారుడు ప్రణవ్ ఆదిత్య రెండేళ్ల లోపు వయసు లో నే అసాధారణమైన ప్రతిభ పాటవాలను ప్రదర్శించాడు. అతను భారత రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను గుర్తించి, ఉచ్చరించగలడు, వాటిని మ్యాప్‌లో ఖచ్చితంగా ఉంచగలడు. అదనంగా, కేవలం 1 నిమిషం 30 సెకన్లలో 40 విభిన్న దేశాల జెండాలను కూడా గుర్తించగలగడం అభినందనీయం అన్నారు. చిన్న వయసులోనే శుక్లాం బరధరం, భగవత్ గీత హనుమాన్ చాలీసా వంటి శ్లోకాలు, భక్తి పాటలను పాడడం అంతే కాక చిన్న చిన్న కథలను చెప్పటం 1 నుండి 25 వరకు లెక్కించడం సంబంధిత పదాలతో వర్ణమాలలను గుర్తించడం, అలాగే జంతువులు, వాటి శబ్దాలు, శరీర భాగాలు, వాహనాలు, వారంలోని రోజులు, నెలలు వంటివి కూడా చాలా చెప్పగలగడం అభినందనీయం అన్నారు. ఇంత చిన్న వయస్సులో అతని అభిజ్ఞా నైపుణ్యాలు జ్ఞాపకశక్తి యొక్క ఈ అసాధారణ ప్రతిభను గుర్తించి ఐ.సి. డబ్ల్యు.ఆర్ ధృవీకరించి, అతనిని రికార్డ్-హోల్డర్‌గా నిలిపి - మెడల్, సర్టిఫికెట్ తో సత్కరించడం గర్వించదగిన విషయం అన్నారు.

# ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను కలసిన నాగేశ్వరరెడ్డి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన దొండేటి నాగే శ్వర రెడ్డి శుక్రవారం యర్రగొండపాలెం శాసనస భ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌ని హైదరాబాదులో తన ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తనకు ఈ పదవికి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు ఒంగోలు పార్లమెంటు పరిశీలికులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకులు అంబటి జయసింహ రెడ్డీ, అల్లు సదా శివారెడ్డి, ఆల్లు నరేంద్ర రెడ్డి, గాలి యోగేశ్వర్ రెడ్డి, వెన్నా కాశిశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ఏబిఆర్ డిగ్రీ కళాశాలలో ఉత్సాహంగా బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు



రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థి విద్యార్థులు క్రీడారంగం పట్ల మక్కువ చూపించాలని తద్వారా ఆరోగ్యం శారీరకంగా ఎంతో మేలు చేకూరుతుందని ఏబిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ సూచించారు.శుక్రవారం స్థానిక ఏబీఆర్ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర గుంటూరు అహ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ సౌజన్యముతో అధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు వాలీ బాల్, కబడ్డీ, పరుగు పందెం, బాడ్మింటన్ అంశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆగస్టు-29, 2019 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని యువత ఆరోగ్యపరమైన కండరపుష్టిని కలిగి ఉండాలని శారీరక శ్రమ క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యం కల్పించుకోవాలని ఫిట్ ఇండియా మూమెం ట్ ను తీసుకురావడం జరిగిందన్నారు. వాలీబాల్ పోటీలో ఏ బి ఆర్ డిగ్రీ కాలేజ్ టీమ్ 1మొదటి స్థానం, విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కాలేజ్ 2వ స్థానం, కబడ్డీ పోటీలలో మోనో టీం విజ్ఞాన్ కాలేజ్ మొదటి స్థానం, ఏబీఆర్ డిగ్రీ కాలేజ్ టీం -2 రెండవ స్థానం, జి కళ్యాణ్ బాబు పేటే రు,రన్నింగ్ మొదటి స్థానం, కె వినయ్ బాబు రెండవ స్థానం, షాట్ పుట్ లో ఎం. వెంకటేశ్వరరావు రేపల్లె మొదటి స్థానం, విజయం సాధించారు విజయం సాధించారు.విజేతలకు మెడల్స్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అహ్మదియ ఎడ్యుకే షనల్ సొసైటీ సెక్రటరీ , సయ్యద్ తాహర్ అహమద్, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ,యువత పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో గిరిజన ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గిరిజన ప్రజల కొసం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అధికారులు సానుకూలంగా స్పందించాలన్నారు. జాతీయ గిరిజన ఫెడరేషన్ అధ్యక్షుడు దేవరకొండ రాము వెదుళ్ళపల్లి, బేతపూడి, స్టువర్ట్ పురం గ్రామాలలో గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు,పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కు అర్జీలు ఇచ్చారు. అలాగే వెదుళ్ళపల్లి, స్టువర్టుపురం ఎస్టి కాలనీలలో స్మశాన వాటికలకు ప్రహరీ గోడ నిర్మించాలని ఆయన కోరారు. వెదుళ్ళపల్లి గిరిజన హాస్టల్ ను గిరిజన సంక్షేమ శాఖకు అప్పగించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంఘం అధ్యక్షుడు దేవరకొండ శంకర్రావు చుండూరు మండలం వలివేరు, పెనుగుదురు గ్రామాలలో స్మశాన భూములు కావాలని అర్జీలు ఇచ్చారు. వలివేరు గ్రామం గిరిజన కాలనీలో త్రాగునీరు, మురుగు కాలువలు ఏర్పాటుచేయాలని అర్జీలు ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, సిపిఓ శ్రీనివాస రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి. ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి పాల్గొన్నారు.

# రహదారి భద్రత జీవితానికే రక్ష



కంభం, మేజర్‌న్యూస్: కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు, మండలాల ఆటో డ్రైవర్లు స్కూల్ వ్యాన్ డ్రైవర్లను అవగాహన సదస్సు కార్యక్రమం కంభం పట్టణంలోని బృందావనం కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన రహదారి భద్రతా జీవితానికే రక్ష అనే కార్యక్రమం, జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు మాట్లాడుతూ హెల్మెంట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహ నాలు నడపరాదు, ద్విచక్ర వాహనంపై ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ప్రయాణించాలి, కారులో ప్రయాణిం చువారు సీట్ బెల్ట్ ధరించాలి, మద్యం సేవించి వాహనములు నడపరాదు, మైనర్ పిల్లలకు నడపడా నికి వాహనములు ఇవ్వరాదు, పరిమితికి మించి ఆటో లలో ప్రయాణికులు ప్రయాణించరాదు, అధిక వేగంతో వాహనములు నడపరాదన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు, బ్రేక్ ఇన్స్పెక్టర్ ఏ.మాధవరావు, ఆర్‌టిఓ బి.అమర్ నాయక్, సిఐ మల్లిఖార్జున, మూడు మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, స్కూల్ వ్యాన్ డ్రైవర్లు, 300 మంది పైగా పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి పిల్లలను ఉద్దేశించి వారికి చదువు ప్రాముఖ్యతను వారు ప్రవర్తన నియమావళిని పిల్లలకు వివరించడం జరిగింది. శుక్రవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన లాయర్ లక్ష్మి కుమారి బాలికా సాధికారత, వారి భవిష్యత్తు అనే విషయాన్ని పిల్లలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికార విభాగం వారు నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారకత విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ఇందిరా మాట్లాడుతూ భారత దేశంలో బాల్యవివాహాలు ఆడపిల్లల భ్రూణహత్యలు, లింగ అసమానత వంటి క్లిష్టమైన సమస్యలపై పోరాడే ప్రయత్నంలో బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సుష్మా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ బిడ్డ బాల్యం బంగారుమయం అయ్యేలా చూడాలి

### ప్రభుత్వ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలి

### 'బంగారు బాల్యం' కమిటీతో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం అయ్యేలా వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో ఈ దిశగా విస్తృత అవగాహన కల్పించాల్సి ఉన్నదని జిల్లాకలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లాస్థాయి 'బంగారు బాల్యం' కమిటీ సమావేశం జరిగింది. ఎస్పి ఏ.ఆర్ దామోదర్‌తో కలిసి వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో ఆమె చర్చించారు. బంగారు బాల్యం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జిల్లాలో రూపొందించడానికిగల నేపథ్యాన్ని, ఇప్పటివరకు సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ప్రధానంగా ఆసుపత్రిలోనే ప్రసవాలు, జనన రిజిస్ట్రేషన్లు, ఆధార్ కార్డుల కోసం రిజిస్ట్రేషన్లు, పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారి ఆరోగ్యం కోసం సరైన చర్యలు తీసుకోవడం, అర్హులైన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారు స్థిరంగా కొనసాగేలాగా చూడడం, అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ పరంగా ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్ పీడి. హేనా సుజన్, డిసిపీ.వో దినేష్ కుమార్, బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డి ఆర్‌డిఏ, మెప్మా పిడి రవికుమార్, కార్మికశాఖ సహాయ కమిషనర్ కనకదుర్గ, డిఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ ఎస్ సూరిబాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, డిఈఓ కిరణ్ కుమార్, జడ్పిసిఈఓ చిరంజీవి, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, సార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్, ఐజేఎం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్యామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిష్మాత్మకమైన ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసెర్చ్‌లో రెండు ఫెలోషిప్‌లులను కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.ఏడుకొండలరావు హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్ ఇయర్ ఎంబిబిఎస్ విద్యార్థులు కె.వైష్ణవి, జి.తారాలి శ్రీను, వారి గైడెన్స్‌లో డాక్టర్ భాస్కరి కొల్లి, డాక్టర్ స్పందన పమిడితో పాటు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ శ్రీదేవి మరియు ఫ్యాకల్టీ సభ్యులను ప్రతిష్టాత్మకమైన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఫెలోషిప్‌లు పొందినందుకు అభినందించారు. ఈ విజయం కమ్యూనిటీ మెడిసిన్ పరిశోధనలో వారి అంకిత భావం, గణనీయమైన సహకారాన్ని చాటడమే కాకుండా, అకడమిక్ ప్రావీణ్యానికి సమాజ సేవకు కళాశాల కట్టుబాటును ప్రతిబింబిస్తుందని తెలిపారు.

# డాక్టర్ చాపల వంశీకృష్ణ దాతృత్వం అభినందనీయం : డిఎం శ్రీనివాసులు



### ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స కిట్లు బహుకరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆర్టీసీ ప్రయాణికుల ప్రథమ చికిత్స సౌకర్యార్థం దృష్ట్యా ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లును ఆర్టీసీ డిపో ఆవరణలో ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపో మేనేజర్ డి. శ్రీనివాసులుకి బహుకరించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకల, కీళ్లు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ తన చిన్నప్పటినుండి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థతో అనుబంధం కలిగి ఉందన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులలో కూడా ఆర్టీసీ ఉద్యోగస్తులు ఉన్నారన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు, ఉద్యోగస్తులకు ఆరోగ్యరీత్యా ఎటువంటి ఇబ్బంది వచ్చినా వారికి సేవ చేయడంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ కోరిక మేరకు ఆర్టీసీ బస్సులలో ప్రథమ చికిత్స కిట్లు అందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఈ వైద్య శిబిరం నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలుకు ఉచిత ఓపి, ఉచితంగా బిపి, షుగర్, థైరాయిడ్ ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, నరాల స్పర్శ పరీక్ష, హిమోగ్లోబిన్, గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ చేయబడతాయని ఆర్టీసీ కార్మికులు ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ ఒంగోలు డిపోకు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు. అలాగే కొత్త పట్నం బస్టాండ్ ఆవరణలో, పార్సిల్ కౌంటర్ ఆవరణలో సిమెంట్ బెంచ్‌లు బహుక రించారని, ఆర్టీసీ ప్రయాణికులు, కార్మికుల ప్రథమ చికిత్స సౌకర్యార్థం ఫస్ట్ఎయిడ్ బాక్స్ లను బహుకరించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ ఇంజనీర్(మెకానిక్)విజయ, సూపరింటెండెంట్ బాలిశెట్టి ఫణి కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రావు, రీజినల్ మేనేజర్ ఆఫీస్ అసిస్టెంట్ చిన్నయ్య సూరి, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పరిటాల రవి రాజకీయ జీవితం ఆదర్శం

### 36వ డివిజన్‌లో వర్ధంతిలో నేతల ఘననివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 36వ డివిజన్ పరిధిలోగల నిర్మల్ నగర్ వద్ద ప్రజానాయకుడు పరిటాల రవి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. డివిజన్ నాయకులు, పరిటాల రవి అభిమానులు అయిన దాయినేని ధర్మ, నల్లూరి ప్రదీప్, జి.ఎస్.ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆశయంలోనూ ఆలోచనలోనూ ఆవేశంలోనూ తనకు తానే సాటి అని నిరూపించుకొని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి నాయకుడు పరిటాల రవి అని అన్నారు. ప్రకాశం జిల్లాలోని టిడిపి నాయకులు మరియు పరిటాల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పరిటాల రవి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ సీతారామయ్య, నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరావు, ఆర్ల వెంకటరత్నం, అంతమ్మ, కుసుమకుమారి, అజి మున్నీసా, మరల సత్య నారాయణ, తదితర నాయకులు 36డివిజన్ టిడిపి నాయకులు పరిటాల అభిమానులు పెద్దఎత్తున పాల్గొని నివాళులర్పించి ఆయన్ని కొనియాడారు. ఈ కార్యక్రమం నిర్వాహ కమిటీ దాయనేని ధర్మ, నెల్లూరు ప్రదీప్, ఎర్రసారధి, బత్తెర సురేషు, గోగినేని రామారావు,బెజవాడ బుజ్జిలు పాల్గొన్నారు.

## తూర్పుగంగవరం వాసికి జాతీయ యూత్ అవార్డ్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరానికి చెందిన షేక్ జాన్ భా కుమారుడు షేక్ మస్తాన్ వలీకి జాతీయ యూత్ ఇన్స్పిరేషన్ అవార్డ్ (2025)ను న్యూఢిల్లీలోని మండీ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి సతీష్ చంద్ర ద్వివేది చేతుల



మీదుగా మస్తాన్ వలీ అవార్డ్ అందుకున్నారు. పలు దేశాలకు చెందిన దాదాపు 80 మందికి ఈ అవార్డులు అందజేయగా ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఒక మస్తాన్ వలీ మాత్రమే దక్కింది. మస్తాన్ వలీ 2020లో పెయింటింగ్ కమ్ వాటర్ ప్రూఫ్ సర్వీసింగ్ కంపెనీ స్థాపించారు. దినదిన అభివృద్ధి చెందుతూ దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. దాదాపుగా సంస్థలో వెయ్యి మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. మండలంలోని పలు గ్రామాల నిరుద్యోగులకు ఉపాధి కల్పించారు. కింది స్థాయి నుంచి కష్టపడి దినదిన అభివృద్ధి చెందుతూ మారుమూల గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మస్తాన్ వలీని గ్రామస్తులు, ప్రముఖులు, మండల వాసులు అభినందించారు.

## బెంగుళూరులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి, యువనేత, ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం రాత్రి బెంగుళూరు నగరం బెల్లందూర్‌లో మండలానికి చెందిన పలువురు టిడిపి కూటమి నాయకులు అభిమానులు టిడిపి నాయకులు సమ్మన రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించు కుని పలువురికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో యువగళం పాదయాత్ర చేపట్టి ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వంలో చరిత్రలో నిలిచేవిధంగా ప్రభంజనం సృష్టించి అఖండ విజయాన్ని అందించి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు ప్రముఖ పాత్ర వహించారని తెలిపి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలువు తున్నట్లు అన్నారు. సమ్మన రమణయ్య, ఏ.రత్తయ్య, అక్కి శ్రీనివాసులురెడ్డి, పి.వెంకటరెడ్డి, ఇండ్ల రామకృష్ణ, నారాయణరెడ్డి, వంశీ, నారాయణ, గుర్రాల శంకర్ పలువురు కూటమి అభిమానులు పాల్గొన్నారు.

## ఎ.జి.పి రవీంద్రను అభినందించిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్ న్యూస్: దర్శి కోర్టు ఎ.జి.పిగా ముప్పారాజు రవీంద్ర బాబు నియమితులు అయ్యారు. రవీంద్రను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అభినందించారు. రవీంద్రను డాక్టర్ లక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు. తూర్పువీరాయపాలెం గ్రామస్తులు రవీంద్ర బాబును అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఉచిత ఆధార్ క్యాంపు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బాల ఆధార్ తప్పకుండా తీసుకోవాలని వెలిగండ్ల సెక్టార్ సూపర్వైజర్ కమల కుమారి అన్నారు. గురువారం రామగోపాలపురం బాల ఆధార్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే పిల్లల పౌష్టికాహార పదార్థాలు, పథకాలు పిల్లలకు చేకూరాలంటే ఆధార్ తప్పనిసరిగా వుండాలని ప్రతి పిల్లవానికి ఆధార్ కార్డ్‌తో పాటు జనన ధృవీకరణ పత్రం ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉచిత బాల ఆధా ర్ క్యాంపును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అర్లగడ్డ కృపాజ్యోతి, బొగ్యం నారాయణమ్మ, గజ్జల.బాల నాగమ్మ, గూడూరు సలోమీ, జుటికె మిర్యాము తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య పశు వైద్య శిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశువులకు ఉచితంగా ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జరుగుమల్లి పశువైద్యాధికారి శ్రావణి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధినేని వారి పాలెం గ్రామంలో ఆరోగ్య పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రధానంగా మేకలకు దూడలకు నట్టల నివారణ మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 63 జీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఇవ్వడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షునిగా అర్వపల్లి



మార్టూరు, మేజర్‌న్యూస్: బీజేపీ మార్టూరు మండలం అధ్యక్షులుగా అర్వపల్లి నాగహరగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా మండల అర్వో లంకా సాంబశివరావు, పరిశీలకులుగా జిల్లా అర్వో యడ్లపాటి స్వరూపరాణి, జిల్లా ఏఆర్‌ఓ జగన్నాథ శాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కుప్పం రామకోటేశ్వరరావు (సోషల్ మీడియా ఇన్చార్జి) 25వ బూత్ అధ్యక్షులు, 62వ బూత్ అధ్యక్షురాలు చేబ్రోలు జయబాల హైమావతి, మార్టూరు మండల అధ్యక్షులుగా అర్వపల్లి నాగహరగోపాల్ ఎన్నికైనట్లు ప్రకటించారు. మార్టూరు మండల ప్రతినిధిగా కోట వెంకట సుబ్బారావుని 15వ బూత్ అధ్యక్షులు గోపు సాయి, 28వ బూత్ అధ్యక్షులు ఉప్పలపాటి అచ్యుత రామరాజు, కోట వెంకట సుబ్బారావుని మండల ప్రతినిధిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌస్ లాజం, కె.వెంకట రావు, రామాంజి, కేవీఎస్ రావు, రఘురామ య్య, హైమావతి, రామాంజనేయులు, ఎన్.తిరుపతి రావు మెస్సి బాబు, బాలవెంకటేశ్వర్రావు, రమాదేవి పాల్గొన్నారు.

## 26న ఉచిత నేత్ర వైద్యశిబిరం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంకు హాజరు అయ్యేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు జెరాక్స్‌తో పాటు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తీసుకుని రావాలని తెలిపారు. పూర్తి వివరములకు 08402-272727, 7095601555 సంప్రదించాలని తెలియజేశారు.

# భ్రూణహత్యలు అరికడదాం.. బాలికలను బతకనిద్దాం



కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారిణి సయ్యద్ హసీనా బేగం అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు బంగారం - వారి బాల్యం కాపాడటం మన బాధ్యత అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భ్రూణహత్యలు అరికడదాం బాలికలను బతకనిద్దాం అనే స్లోగన్‌తో ఆడపిల్లల సంరక్షణ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు.అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు విద్య అవకాశాలను కల్పించి ఉద్యోగ ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలని అన్నారు. అప్పుడే ఆడపిల్ల పట్ల వివక్ష తొలగిపోయి రాజ్యాంగం సూచించిన లింగ సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. కనిగిరి డివిజన్ డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాలికల సంరక్షణ హక్కులు తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించడమే జాతీయ బాలికా దినోత్సవం లక్ష్యమని అన్నారు. బాలికల సాధికారతే భారతదేశం సాధికారత అని అన్నారు.బంగారు బాల్యం కార్యక్రమం పై అవగాహన కలిగించారు.బేటి బచావో బేటి పడావో అనేది ప్రభుత్వ నినాదమే కాదని మనందరి నినాదం కూడా కావాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన అన్నారు. బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుమతి, ధనలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ టుడే హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మహిళా పోలీస్ స్వప్న, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ, సార్డ్ సంస్థ కెఎస్‌సిఎఫ్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి, కరాటే మాస్టర్ రాజేష్ ఖన్నా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పరిటాల వర్ధంతి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరిటాల రవి చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ మంత్రి పరిటాల రవి సేవలను హరిబాబు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు. శంకర్ బాబు, బాపట్ల పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, టిడిపి నాయకులు సాదినేని శ్రీరామ్ మూర్తి, చిట్టిశెట్టి శ్రీనివాసరావు, పి.కుబేంద్రరావు, కామేపల్లి వెంకటేశ్వర్లు, రావుల సుబ్బారావు, పి.సురేష్, సిహెచ్. వెంకటసుబ్బయ్య, తన్నీరు సుబ్బారావు, చెరుకూరి శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం పశుఆరోగ్య శిబిరాన్ని మండల టిడిపి అధ్యక్షుడు,స్థానిక ఎంపిటిసి డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆవులు, గేదెలు, సన్నజీవాలను పశువైద్య సిబ్బంది పరీక్షించారు.అనంతరం డాక్టర్ వెంగయ్య, వెంకటస్వామిలు జీవాలకు నట్టలనివారణ మందు, పశువులకు సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులు వేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అన్నిరంగాలను అభివృద్ధి చేయడానికి కృషిచేస్తున్నట్లు అందులో భాగంగా గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందులు ఇస్తున్నట్లు అదేవిధంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి గొర్రెలు జీవాల కొనుగోలు అమ్మకాలకు కనిగిరి సమీపంలో మార్కెట్ యార్డు ప్రారంభించినట్లు తెలిపి పలువురు రైతులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, పశువైద్య సిబ్బంది శ్రీనివాసులు, బి.ఆదినారాయణ, అమృత, గౌసియా, నూర్జహాన్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా చదవాలి.. జీవితంలో రాణించాలి: సీడీపీవో



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆడపిల్లలు ఉన్నతంగా చదవాలి.. జీవితంలో రాణించాలని కొరిశపాడు సీడీపీవో ఏ. కృష్ణకుమారి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాలిక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో విద్యార్థినులచే సైకిల్ ప్రదర్శన చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీవో మాట్లాడుతూ కిషోర బాలికలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మరాద న్నారు. వినయ విధేయతలు అలవర్చుకుంటే ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు.బాల్యవివాహాలపై అవగాహన, వృత్తి శిక్షణ నైపుణ్యం, గుడ్ టచ్, బాడ్ టచ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కె.రమాదేవి, ఇందిర, తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి, కార్యకర్తలు చంద్రమతి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత భవిష్యత్: ఎంపీడీవో



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక మండల మండల మహిళా సమాఖ్య ఆఫీసులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చదువు అనేది మూడో నేత్రం అన్నారు. ఈ సమావేశానికి దోర్నాల మండల ఏపీఎం. దర్శనం పోలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ డి. దానం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యత వైపు మళ్లీ తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వయోజన విద్య సూపర్వైజర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు ఉల్లాస్ ప్రోగ్రాం గురించి వివరించారు. అనంతరం యడవల్లి పంచాయతీ, రామచంద్ర కోట పంచాయతీలకు సంబంధించి విద్య స్వచ్ఛంద కార్యకర్తలకు పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం వాలంటీర్లు, అకౌంటెంట్, మండల సమైక్య ఓబి మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాస్ పోస్టర్ బుక్స్ ఆవిష్కరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఉల్లాస్ పోస్టర్ బుక్స్‌ను ఎంపీడీవో మహబూబ్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువురాని డ్వాక్రా మహిళలకు ఉచితంగా విద్యను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రతి ఒక్క వివో గ్రామంలో చదువు రాని డ్వాక్రా మహిళలకు ఉచితంగా విద్యను అందించి వారి భవిష్యత్తుకు దోహదపడాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జీవ రత్నం సీసీలు అచ్చెయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, రత్నకుమారి, ఉల్లాస్ సూపర్వైజర్ వెంకటరెడ్డి మండల మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల చదువు సమాజానికే వెలుగు



పామూరు, మేజర్‌న్యూస్: ఆడపిల్లల చదువు సమాజానికే వెలుగు అని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్ల చదువుతోనే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తేనే ఆడ పిల్లల హక్కుల పరిరక్షణ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక కస్తూరిబా స్కూలు, హై స్కూల్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.జ్యోతి అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లలు మగ పిల్లలు అని వ్యత్యాసం లేకుండా ఇద్దరు పిల్లలు కూడా సమానమే అని మగ పిల్లల కన్న ఆడపిల్లలు ఎక్కువగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ టీచర్స్, హైస్కూల్ టీచర్స్, అంగన్వాడి కార్యకర్తలు, పెద్ద ఎత్తున బాలికలు పాల్గొన్నారు.



## పొదిలి మండల బిజెపి అధ్యక్షులుగా రమణారెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: బిజెపి మండల అధ్యక్షులుగా నందిపాలేనికి చెందిన దోర్నాల రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బెల్లంకొండ నగర్లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్ సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, పందిటి మురళి, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖాదర్‌భాష, చిట్టెంశెట్టి శ్రీనివాసులు పువ్వాడ నారాయణ తానికొండ నాగేశ్వరరావు, నూతట్టి నాగేశ్వరరావు. కంఠం నాగరాజారావు తదితర నాయకులు, బూత్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మండల ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎంపికైన దోర్నాల రమణారెడ్డిని అభినందించారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి గ్రామసభ



మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ఆ సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తామని కొలలపూడి గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మహిళ గ్రామ సభ నిర్వహించారు. మహిళలకు కుట్టు మిషన్ నేర్పించుటకు ఏర్పాట్లు చేస్తానని సర్పంచ్ తెలిపారు. గ్రామసభలో మహిళలు చెప్పిన సమస్యలు త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా గ్రామసభ నిర్వహించి, మహిళల సమస్యలు గుర్తించాలని కోరడంతో మహిళ గ్రామ సభ నిర్వహించినట్లు సెక్రెటరీ సుధాకర్ తెలిపారు. గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెస్తే పై అధికారులకు తెలియపరుస్తానని మహిళ పోలీస్ కారుణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి బీసీ సెల్ నాయకులు వెంకట్రావు జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: పెద్ద బస్టాండు వద్ద టిడిపి బీసీ సెల్ నాయకులు వెంకట్రావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులు మిత్రులకు సంతోషాల మధ్య కేక్ పంచి పెట్టారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ మంచి కల మణి శేఖర్, మైనార్టీ నాయకులు షేక్ సందాని ముల్ల ఖయ్యూం, ముల్లా జిలాని భాష,జి.కృష్ణ, నబి రసూల్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

# పశు, జీవాల సంరక్షణకు ప్రభుత్వం ఆరోగ్య శిబిరాలు

**టిడిపి నేత చెరుకుపల్లె వెంకటరెడ్డి**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పశువులు జీవాల సంరక్షణకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేక పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల తెలుగు యువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది గ్రామంలో గేదెలు, సన్న జీవాలను పరీక్షించి నట్టలనివారణ మందు వేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకుపల్లె వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కత్తులపల్లి మౌలాలిరెడ్డి, పశు వైద్యసిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## తమిళనాడు బిజెపి వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగ మణిని కలసిన ఉదయ్‌శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తమిళనాడు రాష్ట్ర బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగ మణిని మర్యాద పూర్వకంగా చెన్నైలో ఐటీసీ హెూటల్‌లో కలిసిన ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ సత్యవేడు అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ డి.శ్రీకాంత్ గిద్దలూరు సమస్యల మీద ఆయనకి వినతి పత్రం అందజేశారు. ప్రధాన సమస్య గిద్దలూరు రైల్వేబ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిద్దలూరులో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా బిజెపి కేంద్ర సాయంతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలాగే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలంటూ తమిళనాడు రాష్ట్ర బిజెపి వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగమని దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడ రైల్వే బ్రిడ్జి సైనిక్ స్కూల్లో ఏర్పాటు చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని అప్పిశెట్టి ఉదయ శంకర్‌కి హామీ ఇచ్చారు.

# 25న ఓటర్ల దినోత్సవాన్ని జరపాలి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా, లింగ బేధం లేకుండా, ధనిక - పేద తారతమ్యం లేకుండా వయోజనులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన మహోన్నతుడు అంబేడ్కర్ అన్నారు. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలనలో జమీందారులు భూస్వాములు విద్యావంతులైన కేవలం 15 శాతం మంది ప్రజలకే ఓటు హక్కు ఉండేదన్నారు. మహిళ అయినందున రెండు వందల సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పాలించిన బ్రిటీష్ రాజ్య వంశంలోని విక్టోరియా మహారాణికి లండన్‌లో ఓటు హక్కు లేదన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ఓటు హక్కు ప్రధానమైందన్నారు. అంబేద్కర్ దళితుడు కాబట్టే, ఆయన ఫోటోలతో కాకుండా సినిమా నటులు, క్రీడాకారుల ఫోటోలతో ప్రచారం చేస్తున్నారన్నారు. జనవరి 25న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు దండలు వేసి అనంతరమే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.

ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, వివిధ సంఘాల నాయకులు కాకుమాను రవి, కసుకుర్తి రాజు, మక్కెన వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: పశు పోషకులు పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబీ రాణి పేర్కొన్నారు. మండలంలోని మల్లవరపాడు గ్రామంలో శుక్రవారం సర్పంచ్ వెంకట్రావు అధ్యక్షతన పశు వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని పసు పోషకులు తమ పశువుల ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకొని పశుపోషకులు లాభసాటిగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ శిబిరంలో 82 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించగా45 దూడలకు60 పెద్ద గేదెలకు 1480 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగినట్లు టంగుటూరు మండల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కసుకుర్తి సుధీర్ బాబు తెలిపారు. అలాగే15 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ సుధీర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు వీడియో కాల్ ద్వారా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పశు వ్యాధి నిర్ధారణ శాల ఏడి డాక్టర్ నాగార్జున బాబు, ఎం.నిడమనూరు పశువైద్య శాఖ అధికారి డాక్టర్ ధనలక్ష్మి, కొణిజేడు పశు వైద్యశాఖ అధికారి డాక్టర్ సోమశేఖర్, పశుపోషకులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి బీసీ సెల్ నాయకులు రాజవరపు వెంకట్రావు జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: పెద్ద బస్టాండు వద్ద టిడిపి బీసీ సెల్ నాయకులు రాజవరపు వెంకట్రావు జన్మ దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులు మిత్రులకు సంతోషాల మధ్య పంచి పెట్టారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ మంచికల మణి శేఖర్, మైనార్టీ నాయకులు షేక్ సందాని ముల్లా ఖయ్యూం, ముల్లా జిలాని భాష,జి.కృష్ణ, నబి రసూల్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు షేక్ రహిమాన్ కుమార్తె ముంతాజ్ ముజఫ్ వివాహ వేడుకల సందర్భంగా శుక్రవారం కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట యారవ శ్రీనివాసులు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, బొర్రాజు శ్రీనివాసులు(లాయర్), సయ్యద్ దౌలత్ బాషా, దుగ్గిరెడ్డి, శ్రీను, ఇండ్ల లక్ష్మణ్, బేరి రమణారెడ్డి, కె.మౌలాలిరెడ్డి, షేక్ మౌలాలి(అశోక్), ఇండ్ల శ్రీను, రాజశేఖర్, పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 26న ఉచిత షుగర్, కిడ్నీ పరీక్షలు



మార్టూరు, మేజర్‌న్యూస్: గన్నవరం రోడ్డులో రెండు దశాబ్దాల కాలం నుండి నడుపుతున్న డాక్టర్స్ ఎక్స్‌రే లేబరేటరీ నందు జనవరి 26 ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ఉచితంగా షుగర్, కిడ్నీ పరీక్షలు చేస్తామని ల్యాబ్ నిర్వాహకులు షేక్ కాలేషా మొహమ్మద్ షఫీ ఓ ప్రకటనలో తెలిపారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం ఒక్కరోజు అన్ని రకాల పరీక్షల పై 20శాతం రాయితీ కలదు. గత 20 సంవత్సరాలుగా మమ్మల్ని ఎంతగానో ఆదరించి మా అభి వృద్ధికి తోడ్పాటు అందించిన మార్టూరు పరిసర గ్రామ ప్రజలకు కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో వారి తాతయ్య నాయనమ్మ పేరు మీద కాలేషా సైదా, చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మార్టూరు పరిసర గ్రామ ప్రజలు అధికసంఖ్యలో వినియోగించుకోవాలని షఫీ కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గంకు ఘన స్వాగతం

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులు శెగ్గాం శ్రీనివాసులు నియోజకవర్గాల్లో పర్యటన భాగంగా తొలిసారి దర్శి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఆయనను దొనకొండ మండల బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల బిజెపి అధ్యక్షులు పోతురాజు వెంకట్రామయ్య, మండల మాజీ బిజెపి అధ్యక్షులు రొడ్డ వెంకట్రామయ్య, బత్తుల శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లకు చదువుతోనే ఉన్నతస్థానం

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి పిలుపు

## శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్‌ను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ వేడుకలో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్ల పడే కష్టాలు గురించి సమస్యల గురించి చాలా క్లుప్తంగా వివరించారు. ఆడపిల్లకు కడుపులో పెరుగుతున్న ఆడబిడ్డ దగ్గర నుంచి చనిపోయే వరకు తను ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారనే విషయాలను చక్కగా వివరించారు. అంతేకాకుండా ఆడపిల్లలు చదువు, పెంపకం, పెళ్లి చేసే విషయంలో వివక్షత గురించి తెలియజేశారు. ఆడపిల్లలు అన్ని విషయాల్లో సమస్యలు తట్టుకొని నిలబడి ముందుకు సాగాలని సూచించారు. చదువుకుంటేనే అన్ని సాధ్యమవుతాయని, ఆడబిడ్డ దేశాన్ని, ప్రపంచం గర్వించదగే విధంగా ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ డిపార్ట్మెంట్‌కు అభినందనలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అవగాహన సదస్సులు చేపట్టాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్‌దిబొర





మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల అన్ని రంగాల్లో ముందుండాలని ధైర్యంగా ఉండాలని చెప్పారు. నేషనల్ గర్ల్ చైల్డ్ ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రతి ఆడపిల్ల ఆనందంగా తన హక్కులు పూర్తి స్థాయిలో పొందుతూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో సమాజంలో మెలగాలని సూచించారు. డిఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే, ఏదైనా సాధించగలరని మంచి పోషకాహారం తీసుకుని చదువుకుంటూ జీవితాలు ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడపిల్ల వారి హక్కుల గురించి తెలుసుకొని ముందుకు సాగాలని తెలిపారు. సమస్యలను చైల్డ్‌లైన్ నెంబర్ 1098కు ఫోన్ ద్వారా తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బేటి పడావో బేటి పడావో సాంఘిక నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు ఆర్డీవో గ్లోరియా, డీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్, జిసిడిఓ సర్వశిక్షణ అభినయన్, డిసిపిఓ పురుషోత్తం రావు డిసిపియు సిబ్బంది, ఓఎస్‌సి సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్స్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిజిహెచ్‌లో అందుబాటులోకి బ్యాటరీ వాహనాలు

## ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సొంత నిధులతో మరమ్మతులు

## ఎంపికి కృతజ్ఞతలు తెలిపిన జిజిహెచ్ వైద్యాధికారులు, సిబ్బంది

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్‌కు వచ్చే దివ్యాంగులు, లేదా నడవలేని వారి కోసం రెండు బ్యాటరీ వాహనాలు 2019లో ఎంపి లాడ్స్ నిధుల నుంచి సమకూర్చారు. కొంతకాలం వాహనాలు పేషెంట్లకు సేవలో ఉన్నాయి. అయితే ఇవి రెండు సాంకేతిక సమస్యలతో పని చేయడం లేదు. దీంతో వాటి అవసరాన్ని గుర్తించిన జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జమున ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో స్పందించిన ఆయన సదరు కంపెనీతో జిజిహెచ్‌లో ఉన్న బ్యాటరీ వాహనాలను పరిశీలించి మరమ్మతులు ప్రారంభించాలని చెప్పారు. ఎంపి చొరవతో బ్యాటరీ వాహనాలు రోగులకు అందుబాటులో వచ్చాయి. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున, అడ్మినిస్ట్రర్ కె.అద్దయ్యాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటనలో తెలియజేశారు. శనివారం సాయంత్రం 5 గంటలకు రామ్‌నగర్ రెండ్ లైన్‌లోని కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 6 గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 7 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 26 ఉదయం 6.45 గంటలకు మాగుంట కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 7 గంటలకు ఒంగోలులో సమ్మర్ స్టోరేజ్ టాంకు-1 వాకర్స్ అసోసియేషన్ రిపబ్లిక్ దినో త్సవం సందర్భంగా కట్టవద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొంటారు. 7.30కి కర్నూల్ రోడ్డులో స్టేట్ బ్యాంకు వద్ద మిలటరీ కాంటీన్‌లో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నెప్పలి నాగేశ్వరరావు నిర్వహించు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొంటారు. 8కి కార్పొరేషన్‌లో జెండా ఆవిష్కరణ, 9కి పెరేడ్ గ్రౌండులో రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొంటారు. 11 గంటలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ప్రకాశం భవనంలో కలెక్టర్ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా తేనీటి విందులో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు మాగుంట కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.





# గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హెూదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వయలోపం లేకుండా చూసుకోవాలని చెప్పారు. అతిథులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి తాగు నీరు, ఇతర స్నాక్స్ అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్థిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్‌బాబు, డిఆర్వో బి.చినఓబులేసు, ఆర్డీవో లక్ష్మిప్రసన్న, ఇతర అధికారులు ఉన్నారు.

# సల్లూరు ఘటనపై స్టేషన్ వద్ద ఆందోళన

## పోలీసులకు, ఆందోళన కారుల మధ్య తోపులాట

## మద్దతు తెలిపిన బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని సల్లూరు గ్రామంలో యాదవ సామాజికవర్గానికి చెందిన వెంకటేశ్వర్లు (47) అనే వ్యక్తి మృతి చెందటంతో అంత్యక్రియలు జరిపేందుకు స్మశానానికి వెళ్ళిన ఆ గ్రామంలోని ఉన్నత సామాజిక వర్గానికి చెందిన వారు అడ్డుకున్నారు. దీంతో కొంతవివాదం చోటుచేసుకొంది. రెవెన్యూ అధికారులు, పోలీసుల బందోబస్తు మధ్య అంత్యక్రియలు జరిగాయి. శుక్రవారం మధ్యాహ్నం మృతుని తరపున బంధువులు, వారి వర్గీయులు పొదిలి పోలీస్ స్టేషన్ చేరుకొని తమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. వీరికి బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ మద్దతుగా నిలిచి ఆందోళనలో పాల్గొన్నారు. పార్టీలకతీతంగా బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను, రెవెన్యూ అధికారులను కోరారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తహసీల్దార్, సిఐ, ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఆందోళన చేయడానికి వాహనాల్లో



వచ్చిన గ్రామస్తుల ఫొటోలను పోలీసులు తీస్తుండటంతో వాగ్వివాదానికి దిగారు. బిసివై అధ్యక్షులు బొడె రామచంద్ర యాదవ్ తొలుత సల్లూరు గ్రామాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేశిన ససేమిరా అన్నారు. దాదాపు గంటసేపు ట్రాఫిక్ నిలిచింది. అయితే రామచంద్రయాదవ్ ఇది చాలా అమానవీయ ఘటన అని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని తెలిపారు. సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి.వేమనతో పాటు కొనకనమిట్ల ఎస్సై రాజ్‌కుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఆందోళనకారులకు సర్ది చెప్పి ధర్నాను విరమింపచేశారు.

# కళాశాల బస్ డ్రైవర్లకు అవగాహన, కంటి పరీక్షలు: ఆర్టీవో సుశీల

ఒంగోలు, మేజర్‌న్యూస్: రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్క వాహనదారుడు తప్పక పాటించాలని ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆర్టీవో కార్యాలయంలో కాలేజీ బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదే విధంగా మెడికల్ అండ్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల రోడ్డు రవాణా భద్రత నియమాలను డ్రైవర్లకు వివరించారు. మోటార్ వాహనం తనిఖీ అధికారి కె.రామచంద్రరావు మాట్లాడుతూ స్కూలు, కాలేజీ బస్సు డ్రైవర్లు అందరూ విధిగా యూనిఫారం ధరించాలని, మద్యం తాగి, అధిక వేగంతో వాహనం నడపరాదని సరైన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. తదుపరి వాహనంలో ఫైర్ అలారం సిస్టం, ఫైర్ డిటెక్టివ్ సిస్టంలపై అవగాహనా ఇతర అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై కె. జయప్రకాష్ సహాయ మోటార్ మోటార్ వాహన తనిఖీ అధికారి అవగాహన కల్పించారు. తదుపరి ఉప రవాణా



కమీషనర్ ఆర్. సుశీల కంటి పరీక్షల, మెడికల్ హెల్త్ చెకప్ శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ కాల్విన్ ఎం.ఎస్, మోడరన్ ఐ హాస్పిటల్, డాక్టర్ ఎం.వి. రమణ రెడ్డి, ఎంబిబిఎస్, డి.ఓ, డిఎన్.బి డాక్టర్ బి.రామాంజనేయులు, ఎంబిబిఎస్ కిమ్స్ హాస్పిటల్, మోటారు వాహన తనిఖీ అధికారి ఏ. కిరణ్ ప్రభాకర్, ఎల్.సురేంద్ర ప్రసాద్, జి.భాస్కరరావు సహాయ మోటార్ తనిఖీ అధికారులు కే.జయప్రకాష్, యు. ధర్మేంద్ర, బి.భాను ప్రకాష్, శ్రీనివాసులురావు ఏవో తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపి బలోపేతానికి కృషి

### - శాంతి గోవర్ధన్ రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గ వైకాపా మహిళా అధ్యక్షురాలిగా మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మున్సిపాలిటీ వైకాపా అధ్యక్షునిగా సిరుపా వెంకట గోవర్ధన్ రెడ్డిలను రాష్ట్ర వైకాపా కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేసింది. ఈ సంధర్భంగా పులి శాంతి గోవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ వైకాపా బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కూటమి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య వంతులను చేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తామని చెప్పారు. తమపై నమ్మకంతో పదవులు వచ్చేలా కృషి చేసిన జిల్లా వైకాపా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి డి.నారాయణ యాదవ్‌కు కృత్ఞతలు తెలియజేశారు.

## టీఎంరావు ఉన్నత పాఠశాలలో బాలిక దినోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు బాలికల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మగవారితో పాటు దీటుగా దృఢ సంకల్పంతో అన్నిరంగాలలో ముందుకు సాగాలని,అందుకు తగిన విధంగా విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు,కే కోటేశ్వరమ్మ,శ్రీ సత్య రత్న తదితరోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెటర్న్ క్రీడాకారులు, పఠాన్ ను సన్మానించిన అంజుమన్ కమిటీ సభ్యులు



బాపట్ల, మేజర్‌న్యూస్: డి ఆర్ యు సి సి సభ్యుడు మాస్టర్ అథ్లెట్ క్రీడాకారులను సన్మానించడం సంతోషంగా ఉందని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజుమన్ మసీదు ప్రాంగణంలో శుక్రవారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న పోటీల్లో బాపట్ల తరపున అబ్దుల్ నజీర్ , షేక్ ఇమం లు అనేక పతకాలు సాధించి బాపట్ల కు గర్వకారణంగా నిలిచారన్నారు .అదే విధంగా గుంటూరు రైల్వే డివిజన్ సభ్యుడిగా ఎంపికైన పటాన్ రాజేష్ ను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. రైల్వే డివిజన్ సభ్యుడుగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. త్వరలో జరిగే నేషనల్ అథ్లెట్ పోటిలో నజీర్, ఇమాములు మంచి ప్రతిభ కనబరిచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాలు అంజుమాన్ కమిటీ సభ్యులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 26న మద్యం, మాంసం దుకాణాలు మూత

అద్దంకి, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీ అద్దంకి పట్టణంలోని మాంసం, మద్యం దుకాణాలను మూసివేయాల్సిఉంటుందని పురపాలక కమిషనర్ డి రవీంద్ర, ఎక్సైజ్ సీఐ ఏ భవానీ వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించారు. అలాగే నియోజకవర్గం లోని ఐదు మండలాలు, పురపాలక సంఘం పరిధిలోని 23 మద్యం దుకాణాలు, బార్లను శనివారం గడువు ముగిసిన తరువాత సీల్ వేయనున్నట్లు సీఐ తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు.

# సమాజంలో బాలికలను కచ్చితంగా గౌరవించాలి



రేపల్లే మేజర్ న్యూస్: నేటి బాలికే రేపటి నాయకై అభ్యుదయ సమాజాన్ని నెలకొల్పుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంత%శీ% వీర రాఘవయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలే మనం మన బాలికలకు ఇచ్చే నిజమైన గౌరవాలు అమూల్యమైన ఆభరణాలు అన్నారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన పెంచడానికి జాతీయ బాలిక దినోత్సవం ప్రతి ఏటా జనవరి 24న జరుపుకుంటున్నాం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండి సమాజ పునర్నిర్మాణానికి వారి సేవలు చాలా అవసరం అన్నారు.రామకృష్ణ పబ్లిక్ స్కూల్ కుర్ర అవర్ణ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం ఒక డిమాండ్ కాదు దానికి వారు అర్హులు అన్నారు. వారి ప్రేమ, ప్రేరణ, పాలన, లాలన, మన మేథో, నైతిక శక్తుల రెట్టింపు కోసమే అవసరమనే విషయాన్ని లోతుగా ఆలోచించాలని కోరారు. ఇందులో ఏ మాత్రం ఆధిక్యత అనే ఆలోచనను దరికి రానీయరాదు అప్పుడే ఆ ఆదర్శ సందర్భాలే, అద్భుతమైన నవ సమాజానికి నాంది పలుకుతాయని అన్నారు. సిడిపిఓ ఎం సుచిత్ర మాట్లాడుతూ బాలికలు అని రంగాలలో ప్రస్తుతం ముందడుగులో ఉన్నారని ఇంకా ఉన్న అడ్డంకులను కూడా అధిగమించాలని సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికార విభాగం మెంబర్ ఎన్ సుభాషిణి, ఐక్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ నరసయ్య, రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ కరీముల్లా ఇతర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు స్వయంకృషి సేవాసంస్థ పామూరు ఆధ్వర్యంలో బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భేటి బచావో భేటిపడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లను సంరక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలికలతో సమాజం అభివృద్ధి చెందుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంరక్షణకు బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అదేవిధంగా బాలికలు సరోజినినాయుడు, సావిత్రిభాయిపూలే ఇతర మహిళా మేధావులను ఆదర్శంగా తీసుకుని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హేమద్యుతి, స్వయంకృషి నాయబ్ రసూల్, అంగన్వాడీ సూపరవైజర్ దేవ కృపావరం, అంగన్వాడీ కార్యకర్తలు, కెజిబివి సిబ్బంది, వైద్య సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# దొరువు పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజలు సేద తీరటానికి, భక్తులు శివాలయం దేవస్థాన దర్శనానికి వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దొరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి దొరువు ప్రాంతాన్ని పరిశీలించారు. భక్తులు, మహిళలు సౌకర్యార్థం గతంలో రూ.26 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు ఇరువైపులా ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శివాలయం కెళ్ళే మార్గ మధ్యలో మరమ్మతులకు గురైన మూడు ఇనుప విద్యుత్ స్తంభాలను స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దరువు పరిసరాలు ప్రాంతాలు అభివృద్ధి చేయడంతో పాటు శివాలయం భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల మల్లికార్జున, ఏఈ కోటేశ్వరావు, ప్రసాద్ రెడ్డి, అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.

# భవనాశి కాలువలో వృద్ధురాలి మృతదేహం గుర్తింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: దక్షిణ అద్దంకి సమీపంలో భవనాశి కాలువలో వృద్ధురాలి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కే.రవితేజ అందించిన సమాచారం మేరకు పట్టణంలోని ఏకలవ్యనగర్ లో వృద్ధురాలు ఆర్ కోటిరత్నమ్మ (75) నివాసముంటుంది. ఈమెకు వివాహితులైన కుమారుడు, కుమార్తె ఉన్నారు. హైదరాబాద్ లో నివాసముంటున్న కుమారుడు సంక్రాంతి పండగకు తల్లి వద్దకు వచ్చాడు. ఏం జరిగిందో తెలియదు గానీ ఉదయం 11 గంటల సమయంలో ఆమె మృతదేహం భవనాశి కాలువలో కనిపించింది. పొలాలకు వెళ్లేవారు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కె.రవితేజ, ఏఎస్ఐ కె. సైదయ్యలు సంఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. ఆమె బంధువులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి బంధువుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ రవితేజ తెలిపారు.

# జాతీయ రహదారిలో టెంపుల్ బోర్డులు ఏర్పాటు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పిట్టల వారి పాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానమునకు వచ్చు భక్తుల సౌకర్యార్థము దేవాలయమునకు వెళ్ళు మార్గము అని సూచించే సైన్ బోర్డులు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రాంతీయ సంయుక్త కమిషనర్ తిరుపతి వారు ఇటీవల ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఈవో జి నరసింహ మూర్తికి ఇచ్చిన ఆదేశముల ప్రకారము చందోలు గ్రామానికి ఇరు ప్రక్కల కుంచలవారిపాలెం వైపు, రెడ్డిపాలెం టోల్గేట్ దాటిన తర్వాత పర్మనెంట్ గా సైన్ బోర్డులో ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కుంచలవారిపాలెం నుండి అనేక మంది మహిళా భక్తులు పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుం చలవారిపాలెం సర్పంచ్ కుంచెల స్వామి రెడ్డి, పూజారి కుంచెల నరసారెడ్డి, డాక్టర్ త్రిపురం రవిచంద్ర రెడ్డి, వక్కలగడ్డ ప్రసాదు పిట్టు శంకర రెడ్డి, అనేకమంది మహిళలు పాల్గొన్నారు. ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకట నలో తెలియపరిచారు. హైవేలో అమ్మవారి ముఖద్వారపు ఆర్చి నిర్మాణం తల పెట్టాలి అని కుంచలవారిపాలెం గ్రామస్తుల డిమాండ్ చేశారు.

## సమాజంపై అవగాహన కలిగి ఉండాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: బాలికలు సమాజంలో జరుగుతున్న పరిస్థితిలపై అవగాహనా కలిగి ఉండాలని డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి కోరారు. జాతీయ బాలికదినోత్సవం సందర్భంగా ముండ్లమూరులో కేజీబీవీ పాఠశాల నందు సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు గుడ్‌టచ్, బడటచ్ గురించి, బాల్య వివాహల గురించి, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా, బాలికల చట్టాలు, ఆత్మహత్యలు గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ (వెంకటేశ్వర్లు రెడ్డి), హెల్త్ సూపెరవైజర్ సుబ్బారావు, ఐసీడిఎస్ సూపెరవైజర్ సునీత, యం.ఎస్.కె శాంతిప్రియ, ఎ.ఎన్.యం ప్రభావతి, అంగనవాడి టీచర్స్ మంజుల వాణి, విజయ కుమారి, కల్పవల్లి ఆశలు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ శ్రావణ్‌కు సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర దళితసేన ప్రజాసంఘాల నాయకులు స్థానిక తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. దర్శి నియోజకవర్గంలో ఓటర్లను జాగృతి చేసి నియోజకవర్గంలో 92.9.1 ఓటర్లను పోల్స్ చేసి ఓటర్ల దినోత్సవ సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌ని కలిసి రాష్ట్రదళితసేన ప్రజా సంఘాల నాయ కులు దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు గర్నెపూడి పూడి ప్రేమ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర్లు సన్మానించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు ప్రభుత్వం తోపాటు బడుగు బలహీన వర్గాల మన్ననలు పొందుతున్నటు వంటి దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌ని శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిట్ట రమేష్, గర్నెపూడి నరసింహ, గట్టుపల్లి ప్రసాదు, గోపాలుని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 'శ్రీకృష్ణలీలారించోళి' గ్రంథావిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: కళామిత్రమండలి (తెలుగు లోగిలి), వివిఐటి సంస్థల సంయుక్త నిర్వహణలో ప్రముఖ పద్యకవి, గిడుగు పురస్కార గ్రహీత డి.వి.యం.సత్యనారాయణ రచించిన 'శ్రీకృష్ణలీలారించోళి' గ్రంథావిష్కరణ సభ స్థానిక ఒంగోలులోని యన్.టి.ఆర్ కళాకేత్రం, ఆర్.డి.ఓ ఆఫీస్ ప్రాంగణం నందు ఫిబ్రవరి 2 తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని కళామిత్ర మండలి(తెలుగు లోగిలి) జాతీయ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డా.నూనె అంకమ్మరావు, సింహాద్రి జ్యోతి ర్మయిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. కోవెలకుంట్ల బాలకోటయ్య,మిడసల మల్లికార్జున రావు, డా.సంతవేలూరి కోటే శ్వరరావు, బీరం అరుణ, మహతి తన్నీ రు బాలాజీ, ఓరుగంటి ప్రసాద్ తదిత రులు నిర్వహణ సహకారాన్ని అందిస్తారని తెలిపారు.

## 26న 'భారత రాజ్యాంగం'పై క్విజ్ పోటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా, మక్కెన మరియ రోజ్ వర్ధంతిని పురస్కరించుకుని ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని జూపిటర్ హైస్కూల్లో ఉదయం 11 గంటలకు 'భారత రాజ్యాంగం'పై క్విజ్ పోటీని నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ ఒక ప్రకటనలో తెలిపారు. క్విజ్ పోటీని జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. 8వ తరగతి నుండి, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులని, ప్రతి టీంలో నలుగురు సభ్యులు ఉండవచ్చని ఆయన తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 99599 49490 నంబర్లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర: ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సమాజ నిర్మాణంలో మహిళలది కీలక పాత్ర అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతంగా రాణిస్తారు. రాష్ట్రంలో బాలికల హక్కులు, విద్య, ఉపాధి, ఆరోగ్య భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచే స్తోంది. బాలికల పట్ల వివక్షను అందరూ విడనాడాలి, వారికి స్వేచ్ఛనివ్వాలి, అందరం కలిసికట్టుగా లింగ అసమానతలను పూర్తిగా రూపుమాపుదాం, కుటుంబాలు, సమాజం, దేశాన్ని నిర్మించడంలో మహిళలదే కీలకపాత్ర అని గుర్తుంచుకోవాలి. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాల బాలికలకు డాక్టర్ లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.

## 26న నేత్ర శిబిరాన్ని విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌండ్లో ఈ నెల 26వ తేది ఆదివారం జరిగే ఉచిత నేత్ర శిబిరము సద్వినియోగం చేసుకోవాలని హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు 08402 - 272727, 7095601555 సంప్రదించాలని తెలియజేశారు. వైద్య శిబిరంకు హాజరు అయ్యేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు జెరాక్స్‌తో పాటు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తీసుకునిరావలయని తెలియజేశారు.

## మాజీ కోఆప్షన్ ఇమాం హుస్సేన్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలం పాడు గ్రామానికి చెందిన మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇమాంహుస్సేన్ జయంతి వేడుకలను శుక్రవారం సర్పంచ్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమాం హుస్సేన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇమాంహుస్సేన్ మండల కోఆప్షన్ సభ్యుడుగా కోవిలంపాడు గ్రామప్రజలకు సేవలు అందించి గ్రామస్థుల అభిమానాన్ని పొందారని ఆయన చేసిన సేవలకు తమ కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచుగా ఏకగ్రీవంగా ప్రజలు అవకాశం కల్పించారని ఆయన చూపించిన మార్గంలో ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి

### మండలంలో రూ.2.87 కోట్లు బకాయిలు: ఈఈ శ్రీనివాసులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో మొత్తం రూ.2.87 కోట్లు బకాయిలు ఉన్నాయని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బకాయిలను వెంటనే వసూలు చేయాలని విద్యుత్తు డిఈ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన ముండ్లమూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఈ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, గృహాలు, వ్యవసాయ మోటార్లు పై మండలం రూ.2.87 కోట్లు బకాయిలు మిగిలిపోయాయి వాటిని విద్యుత్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. రైతులకు, వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును అందించుటకు స్తంభాల కింద ఉన్న చెట్లను, చిళ్ళకంపను తొలగించాలని, శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తీసివేసి కొత్తవి ఏర్పాటు చేయాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులకు అవగాహన కల్పించాలని, ట్రాన్స్ ఫారంలో ఎర్త్ ఫీజులు పోతే రైతులు వేసుకోకుండా సిబ్బంది వేయాలని సిబ్బందికి సూచించారు. పీఎం సోలార్ పై రైతులకు అవగాహన కల్పించి వాటిని వాడుకునే విధంగా తెలియజేయాలన్నారు. 1 కె.వి యూనిట్ సోలార్ విద్యుత్తుకు రూ. 70 వేలు ఖర్చు అవుతుందని, వాటిలో ప్రభుత్వం రు. 30 వేలు సబ్సిడీ ఇస్తుంది. సోలార్ ఏర్పాటుకు బ్యాంకులో రుణాలు ఇస్తారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందజేస్తారు. ఒకసారి ఇంటిపై సోలార్ బిగించుకుంటే 20 సంవత్సరాలు పని చేస్తుంది. సోలార్ వినియోగంపై రైతులకు, వినియోగదారులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కోటి మందికి మాత్రమే సోలార్ అందిస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని త్వరగా దరఖాస్తు చేసుకోవాలని డి ఈ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అంకబాబు, సబ్ ఇంజనీర్ ఇమ్మా నియేల్ బాబు లైన్ ఇన్స్పెక్టర్ సాంబయ్య, లైన్ మ్యాన్ లు ఆంజనేయులు కోటేశ్వరరావు నాయక్, జేఎల్ఎంలు పాల్గొన్నారు.

## 12 మద్యం దుకాణాలు గీత కార్మికులకు కేటాయింపు



బాపట్ల మేజర్ న్యూస్: గీత కులాలకు రిజర్వు చేసిన మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. గీత, గౌడ కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లాటరీ పద్ధతిలో స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జరిగింది.అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని కలెక్టర్ చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో 12 మద్యం దుకాణాలకు పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహించామన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పకడ్బందీగా మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. గౌడ్ కులాలకు నాలుగు దుకాణాలు, గౌడ కులస్తులకు ఎనిమిది దుకాణాల చొప్పున 12 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. చీరాల టౌన్, కారంచేడు, నగరం, రేపల్లె గ్రామీణ ప్రాంతాలలో గౌడ్ కులస్తులకు మద్యం దుకాణాలు దక్కాయన్నారు. అలాగే బాపట్ల పట్టణం, రేపల్లె, అద్దంకి గ్రామీణ ప్రాంతం, అమర్తలూరు, ఇంకొల్లు, చుండూరు, జె పంగులూరు, వేటపాలెం ప్రాంతాలలో గౌడ కులాలకు దుకాణాలు దక్కాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి. దేవదత్, బాపట్ల సహాయ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, సంబంధిత సామాజిక వర్గాల వారు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మాస్టర్ ట్రైనర్ ఓరియంటేషన్ శిక్షణ



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలో ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా మాస్టర్ ట్రైనర్ ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం జనవరి 20 -2025 న ప్రాంభించబడింది. ఈ కార్యక్రమం ఒక్క ప్రధాన లక్ష్యం అగ్రోఫారెస్ట్రీ పైన అవగాహనా కలిపంచడం, దీని పద్ధతులు ప్రయోజనాల పైన సమగ్ర జ్ఞానాన్ని అందించడంతో పాటు బీడు భూములను ఉపయోగించి అడవుల అభివృద్ధి చేపట్టడమే లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ప్రభావంతంగ అమలు చేసే అందుకు రెండు దశలు గ రూపకల్పన చేసారు. మొదటి దశ లో అయిదు రోజుల శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ అయిదు రోజుల్లో నాలుగు రోజులు తరగతుల్లో ఆగ్రో ఫారెస్ట్రీ మోడ ల్స్ కి సంబంధించిన అవకాశాలు విధానాలు ,అనుకూలమైన చెట్ల జాతులు మరియు కార్బన్ క్రెడిట్స్ వంటి అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగినది .అయిదవ రోజు ఫారెస్ట్ నర్సరీ, రైతు యొక్క పొలాలను సందర్శించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో హార్టికల్చర్, డిఆర్డిఏ విభాగాల నుండి 70 కి పైగా సభ్యులు అలాగే ఎన్జీవో లు రైతు ఎఫ్ పి ఓ లకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు రెండవ దశ లో ఈ శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనర్ లు గ్రామ స్థాయి లో ఒక రోజు వారి యొక్క గ్రామాల్లో ఉండే రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రతి మాస్టర్ ట్రైనర్ సుమారు 80 - 100 మంది రైతులని అగ్రోఫారెస్ట్రీ మరియు వాటి ప్రయోజ నాల మీద శిక్షణ ఇవ్వాలి . ఈ లక్ష్యం ద్వారా జిల్లా వ్యాప్తంగ 5000 మంది కి పైగా రైతుల కు శిక్షణ ఇవ్వాలి అని లక్ష్యం గా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రసూన రాణి, జిల్లా అటవీశాఖ అధికారి టి. భీమ య్య, జిల్లా ఉద్యానవనాధికారి పి జెనమ్మ, డి ఆర్ డి ఎ పిడి పి.పద్మ, టి ఓ ఎఫ్ ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్ శైలేష్ చేతుల మీదుగా ప్రారంభించారు .బీడు భూములను ఉపయోగించి అడవుల అభివృద్ధి చేపట్టడమే లక్ష్యమని డీఎఫ్ఓ భీమయ్య తెలిపారు. పి పద్మ డి ఆర్ డి ఎ పీడీ అర్బన్ ఫారెస్ట్రీ, పర్యావరణ పరిరక్షణ, అడవుల నిర్వహణలో అడవుల విలువలను వివరించారు. డాక్టర్ ప్రసూన రాణి ఈ శిక్షణ కార్యక్రమం సుస్థిర వ్యవసా యాన్ని ప్రోత్సహించే విధంగా ఒక కీలక అడుగు అని ఈ అంశాలను రైతులకు చేరవేయవలసిన అవసరం ఉన్నది అని తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం, మైనార్టీ పెద్దలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో వున్న సమస్యను పట్టణంలో ఉన్న అన్ని మసీదుల ముతవల్లిలు మరియు కమిటీ సభ్యులు శుక్రవారం నాడు ఎమ్మెల్యే ను కలిసి సమస్యను వివరించారు. వారి సమస్య విన్న ఎమ్మెల్యే వెంటనే పలు అధికారులకు చరవాణి ద్వారా సమస్య ను తెలియజేసి సమస్య పరిష్కరించడం జరిగిందివెంటనే స్పందించి పరిష్కారం చేసినందుకు ముస్లిం మత పెద్దలు హ ర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ ముత్తవల్లీల అధ్యక్షులు, జామి యా మస్జిద్ ముతవల్లి మీర్జా, అలీబేగ్‌తో పాటు పట్టణంలోని అన్ని మసీదల ముత్తవల్లీలు, మతపెద్దలు పాల్గొన్నారు.

## ఐడిబిఐ బ్యాంకు ద్వారా 1,50,000 వస్తువులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఎంపీపీయస్ అల్లూరు కుమ్మరిపాలెం పాఠశాలలో ఐడిబిఐ బ్యాంక్ ఒంగోలు బ్రాంచ్ వారి సిస్టర్ ఇన్ ఇంటియేటివ్ ప్రోగ్రాం ద్వారా 1,50,000 రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని ఎంఈఓ పద్మావతి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు కంప్యూటర్స్, టేబుల్స్, కుషన్ చైర్స్, లేజర్ ప్రింటర్ ఇవ్వడమైనది. అదేవిధంగా విద్యార్థు లకు త్రాగడానికి మంచినీటి వసతి కోసం ఆక్వా ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ట్యాంక్ ను అందించడమైనది. పాఠశాల కొరకు 15 చైర్స్ ఆఫీస్ టేబుల్ కూడా ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఐడి బీఐ బ్యాంక్ ఏజీఎం చందన్, ఐడిబిఐ ఒంగోలు బ్రాంచ్ మేనేజర్ సురేష్ , సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఎంఈఓ 1 అండ్ 2 తులసి కుమారి, పద్మావతి, హైస్కూల్ హెచ్ఎం సుబ్బా రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, సాయి ప్రసాద్, గ్రామ నాయకులు పోలయ్య చైర్మన్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దుష్ప్రచారాన్ని ఖండించిన ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్: డాక్టర్ సిద్ధార్థ్



బాపట్ల మేజర్ న్యూస్: ఏరియా ఆసుపత్రి క్యాంటీన్ నిర్వహణ గడువు పూర్తయింది. ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ తీర్మానంతో క్యాంటీన్ లీజ్ అగ్రిమెంట్ రద్దు చేసినట్లు ఆ విషయమై సదరు కాంట్రాక్టర్ గౌరవ హైకోర్టు ను ఆశ్రయించి మూడు నెలల పాటు కొనసాగింపుకు అనుమతి కోరగా దానికి అంగీకరిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కానీ వైయస్సార్ సిపి నాయకులు సామాజిక మధ్యమంలో ఈ విషయంపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిసి ప్రజలకు అవగాహన నిజనిర్ధారణ తెలుపుటకు ఈ సమావేశం ఏర్పాటు చేశానని తెలిపారు బాపట్ల ఏరియా వైద్యశాల సూపరిండెంట్ సిద్ధార్థ్. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పొట్టి శ్రీరాములు ఏరియా ఆసుపత్రి 100 పడకల నుండి 300 పడకల కు అభివృద్ధి చేసుకొనుటకు ప్రతిపాదనలు పంపామని, ఆసుపత్రి క్యాంటీన్, సైకిల్ స్టాండ్ స్థలంలో ట్రామా కేర్ లెవెల్ టు నూతన భవనాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంపి ఉన్నామని. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ప్రతిపాదనలు మేరకు క్యాంటీన్ కాంట్రాక్ట్ రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయమై సదరు కాంట్రాక్టర్ హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు వారికి మూడు నెలలు గడువు ఇవ్వటం జరిగింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు వాటి స్థానంలో ఏవి కూడా కొనసాగవని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ్ తెలిపారు.సామాజిక మధ్యమాల్లో ఈ విషయంపై జరుగుతున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సూపరిండెంట్ సిద్ధార్థ్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలి



అద్దంకి మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో భోగస్ రోల్ తొలగించి, హాజరు శాతం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి/ప్రకాశం జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈవో పావులూరి బాలమ్మ అన్నారు. అద్దంకి మండల పరిషత్ కార్యాలయం వద్ద నియోజక వర్గంలోని ఐదు మండలాల ఎంఈవోలతో ఆమె శుక్రవారం సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలోని అన్ని పాఠశాలల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టీలో ఉన్న పేర్లకు, హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యకు వ్యత్యాసం ఉన్నట్లు ఇటీవల నమోదైన నేపథ్యంలో ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇదే సమయంలో కి.మీ. లోపు ఉన్న పాఠశాలల్ని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా మార్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. దీనికోసం ఇప్పటికే ఎంఈవోల నుంచి ప్రతిపాదనలు స్వీకరించినట్లు చెప్పారు. ప్రతిపాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు పని చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యాశాఖామంత్రి లోకేష్ నేతృత్వంలో జరిగిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో వెల్లడైన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ సంస్కరణలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే విద్యార్థుల సంఖ్య ఆధారంగాఉన్నతీకరణ, అధోకరణ దిశగా పాఠశాలలు రూపురేఖలు మారనున్నట్లు చెప్పారు. అనంతరం పట్టణంలోని పసుమర్తి పాలెం, మండలం లోని తిమ్మాయపాలెం, కొటికలపూడి, వేణుగోపాలపురం, మోదేపల్లి పాఠశాలల్లో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. సింగయ్య, ఎంఈవోలు గంగాధర్, సుధాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై కలెక్టర్ ఆదేశాలకు కృతజ్ఞతలు

బాపట్ల మేజర్న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు వెంటనే ప్రారంభించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకట్రావు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ  పనులు లేక పల్లెలు వలసలు వెళుతున్నారని ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ లిఖితపూర్వకంగా కోరిన వెంటనే బాపట్ల జిల్లా కలెక్టర్ వెంటనే అధికారులను ఆదేశించి లక్ష్యాలను నిర్దేశించటం శుభపరిణామం అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. అదే విధంగా కూలీలకు రోజువారి వేతనం 700 ఇవ్వాలని కోరారు. అదేవిధంగా నివేశిణ స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు నివేశిన స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలన్నారు.




ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి  జేబి శ్రీధర్ ఉన్నారు.

# మీ ప్రాణాలను మీరే కాపాడుకోవాలి

### – పచ్చాకు కూలీలకు ఎస్ఐ విన్నపం –

జరుగుమల్లి, మేజర్న్యూస్: పచ్చాకు కూలీలు పనిచేసే చోట మీ ప్రాణాలు మీరే కాపాడుకోవాలి అంటూ జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర పేర్కొన్నారు. శుక్రవరం మండల పరిధిలోని పంగులూరి వారి పాలెం, చిలుకూరుపాడు గ్రామాల్లో రైతులు పొగాకు పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్లి రైతులు తమ పంట పొలాల్లో సాగుచేసిన పొగాకు ఆకును కోసుకొని వాటిని తీసుకొని వచ్చేటప్పుడు ఆ వాహనం ఇరువైపులా ఎటువంటి పరిస్థితులైన కూలీలను ఎక్కించుకుని తీసుకురాకూడదని అలా రావటం వల్ల మలుపులు తిరిగే చోట అదుపు అదుపుతప్పి వాహనాలు బోల్తా పడి ప్రమాదాలకు గురై అవకాశాలు ఉన్నాయన్నారు.

జిల్లా ఎస్పీ ఆదర్శ మహిళలకు ముందు జాగ్రత్త కొరకు మీ ప్రాణాలు మీరే కాపాడుకోవాలి చేసిన చోట పని చేసుకోవటం తిరిగి తమ గమ్యానికి వెళ్ళటం అంతే తప్ప పరిమితి నుంచి ప్రయాణంలో కూలీలను ఎక్కించుకోవడం తద్వారా ప్రమాదాలు జరుగుతాయని మంచిగా చెబుతున్నాను వినండి మీ ఇష్టం వినకపోతే చర్యలు కూడా కఠినంగా ఉంటాయి. పొరపాటుగా ప్రమాదం సంభవిస్తే పట్టుబడిన ఏ వాహనం కూడా వదిలే పరిస్థితి ఉండదు ఆ వానను సీజ్ చేసి కోర్టుకు హాజరు పడతామని ఎస్సై హెచ్చరించినట్టు తెలిసింది.



# నేడు చీమకుర్తి భాష్యం స్కూల్లో స్పోర్ట్స్ మీట్

### సీనియర్ పాత్రికేయులచే విద్యార్థులకు సందేశాలు

చీమకుర్తి,  మేజర్న్యూస్: పట్టణంలోని భాష్యం హైస్కూల్ నందు 25వ తేదీ శనివారం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, 1924 లో మొదటిసారిగా ఫ్రాన్స్లో ఈ తేదీన వింటర్ ఒలింపిక్స్ ప్రారంభించారని,ఆ సందర్భాన్ని పురస్కరించుకొని చీమకుర్తి భాష్యం క్యాంపస్లో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా ప్రముఖ భారతీయ జర్నలిస్ట్  రాజేంద్ర అవస్థి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని చీమకుర్తి నందు గల సీనియర్ పాత్రికేయలను కూడా ఆహ్వానించడం జరిగిందని విద్యార్థినీ విద్యార్థులు అందరూ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

స్పోర్ట్స్ మీట్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించటం జరుగుతుందని, అదేవిధంగా కొంతమంది విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో ప్రదర్శన నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్లైయింగ్ టెన్నిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ బాబు నాయక్ , ప్రకాశం జోన్ జోనల్ ఇన్చార్జి శ్రీకృష్ణ గణేష్ హాజరవుతారని, అదేవిధంగా ఇంకా సీనియర్ పాత్రికేయులు  పాల్గొని విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని, యాన్యువల్ స్పోర్ట్స్ మీట్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన  పలు ఆటల పోటీలలో విజేతలకు ముఖ్య అతిథులు చేతులమీదుగా బహుమతి ప్రధానం మరియు స్పోర్ట్స్ మీట్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పెరేడ్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం స్వీకరిస్తారన్నారు.

క్రీడాజ్యోతిని వెలిగించి, విద్యార్థులు గ్రూపుల వారీగా కాకతీయ, పల్లవ, శాతవాహన, మౌర్య గ్రూపులుగా పెరేడ్ నిర్వహిస్తారని, ఇంకా క్రీడా ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయిస్తారని, విద్యార్థులు రిలే మారతాన్. ప్రిన్సిపాల్ జయకృష్ణ, బ్రాంచ్ ఫాలో ఫాలో అప్ ఇన్చార్జి ఆజాద్ బాష తెలిపారు.

# బాలికలను అన్ని రంగాల్లో ముందుండే విధంగా ప్రోత్సహించాలి




రేపల్లే మేజర్న్యూస్: బాలికల అక్షరాస్యతను పెంచి  వారికి విద్య వైద్యం భద్రతపై అవగాహన కల్పించాలని చైల్డ్ రైట్స అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ప్రోగ్రాం మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు కోరారు శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని రేపల్లె మండలంలోని బాలల స్నేహ గ్రామాలైన  పెనుమూడి,కారుమూరు, చోడై పాలెం, పిరాట్లంక, తుమ్మల, నల్లూరుపాలెం, పోటు మెరక, గ్రామాలలో ఘనంగా బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ  ఆయా గ్రామాలలో బాలికల అక్షరాస్యతను పెంచాలని, విద్య ఆరోగ్యం భద్రత మొదలైన విషయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహిళా సంరక్షణ కార్యదర్శులు మాట్లాడుతూ నేటికీ బాలికలు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల నుంచి వారిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. నేడు మహిళలు అన్ని రంగాలలో ముందున్నారంటే వారికి చిన్న వయసులో బలమైన కోరిక ఉండడం వల్లనే వారు పై స్థాయికి వచ్చారని అలాగే ఇప్పుడు ఉన్న బాలికలు కూడా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్షణం తగ్గట్టుగా ప్రణాళిక చేసుకునే వారు ప్రయాణించే మార్గం వైపు మనం అందరం కృషి చేద్దామని తెలియజేశారు. అలాగే బాలురకు సరిపడా బాలికలు నిష్పత్తి లేదని స్త్రీ పురుష నిష్పత్తి కూడా చాలా తక్కువ ఉందని తెలియజేశారు.ఈ  కార్యక్రమంలో ఆయా గ్రామం మహిళలు, సచివాలయం సిబ్బంది అంగన్వాడీ వర్కర్లు మహిళా పోలీసులు యానిమేటర్లు అలాగే చైల్డ్ రైట్స అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ కోఆర్డినేటర్లు ఝాన్సీ లక్ష్మి,  ప్రసన్న, రత్న ఏంజెల్ నళిని తదితరులు పాల్గొన్నారు.

# హరిదాసుల సత్ర కమిటీకి సంబంధం లేని వారికి చందాలు ఇవ్వద్దు

### – సత్రం అధ్యక్షుడు ధనుంజయరావు –

త్రిపురాంతకం, మేజర్న్యూస్: హరిదాసుల అన్నదాన సత్రం పేరిట చందాలు ఇవ్వాలని కొందరు సత్రం కమిటీకి సంబంధములేని వారు గ్రామాల్లో హరిదాసుల సామాజిక వర్గానికి చెందిన కొందరు తామే నిర్వహిస్తున్నామని ఆ సంఘాలకు చందాలు ఇవ్వొద్దని త్రిపురాంతకం క్షేత్ర హరిదాసుల సంఘం అధ్యక్షుడు యామర్తి ధనుంజయ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయం తూర్పు ముఖ ద్వారం ఎదురుగా ఉన్నటువంటి హరిదాసుల క్షేత్రం ప్రారంభించిన తామే పాలకమండలి సభ్యులతో రిజిస్టర్ చేసి అన్నదాన సత్రాన్ని నిర్వహిస్తున్నామని అందుకు కొందరు వ్యక్తులు ఒక వ్యక్తి కోసం ఇబ్బంది పెట్టగా సత్రం ఆధిపత్యం కోసం మార్కాపురం కోర్టులో వేయడం జరిగిందని ధనుంజయరావు తెలిపారు. ధనుంజయరావు సూర్య విలేకరితో మాట్లాడుతూ సత్రానికి కమిటీకి సంబంధం లేని వ్యక్తులు ఈ ఏడాది శివరాత్రి మహోత్సవానికి చందాలు వసూలు చేస్తున్నారని అర్హత లేని వారికి ధనుంజయరావు స్పష్టం చేశారు. ఈ విషయంలో చట్టవిరుద్ధంగా చందాలు వసూలు చేస్తూ గ్రామాల్లో సంఘాన్ని విచ్ఛిన్నం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు తాము ఉన్న కమిటీతో సమావేశపరిచి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సమయతమవుతున్నామని ధనుంజయ అన్నారు. ఈ విషయాన్ని అతిక్రమిస్తే న్యాయస్థానం వారు కమిటీ వారు తీసుకునే నిర్ణయానికి అక్రమాలకు పాల్పడే వారికి చర్యలు తప్పు అని ధనుంజయ రావు అన్నారు.

# నేడు శ్రీగిరిలో ఆలూరు వెంకట రమణారావు కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన

ఒంగోలు, మేజర్న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త నీరజా గ్రూపు సంస్థల అధినేత జ్యోతిష్య శాస్త్రవేత్త శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాత, వ్యవస్థాపక ధర్మకర్త, మంచితనానికి మానవత్వానికి దాతృత్వానికి మరో పేరైన దివంగత ఆలూరు వెంకట రమణా రావు కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన, ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శ్రీగిరిలో నిర్వహిస్తున్నట్లు కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు ఆర్జిత సేవల ధర్మకర్త  సుశీలా దేవి, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ వెల్లడించారు. డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ (వస్తు నిర్దేశం), డివిఎం సత్యనారాయణ (ఇష్ట పద ప్రయోగం), పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి (పద నిషేధం), పొన్నూరు వెంకట శ్రీనివాసులు (మంచి ముచ్చట్లు), భాగి కృష్ణమూర్తి (రాగ తాళ నిర్దేశం) పృచ్ఛకులుగా పాల్గొంటారు.